సంపుటి: 1 | సంచిక: 131 | పేజీలు: 4 | వెల: 2/- www.yaadharthavaadhi.in శనివారం, 10 డిసెంబర్ 2022

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

భాగ్యనగరం అభివృద్ధి కోసం..

ఎంత ఖర్చుకైనా సిద్ధం

భవిష్యత్‌లో హైదరాబాద్ ఔటర్ చుట్టూ మెట్రో: కేసీఆర్

రూ.6,250 కోట్ల అంచనాతో మెట్రో నిర్మాణం

రాయదుర్గం వద్ద మెట్రోలైన్‌కు శంకుస్థాపన

ఇక శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మెట్రో

మూడేళ్లలో పనులు పూర్తయ్యేలా చర్యలు

హైదరాబాద్ ఖ్యాతిని మరింత పెంచుతామన్న సీఎం

కేంద్ర సహకారం లేకున్నా పూర్తి చేసితీరుతాం: కేసీఆర్

హైదరాబాద్ డిసెంబర్ 9 (యదార్థవాది) హైదరాబాద్ నగర ప్రజలకు ముఖ్యమంత్రి కెసిఆర్ శుభవార్త వినిపించారు. భవిష్యత్‌లో హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మెట్రోను విస్తరిస్తామని కేసీఆర్ ప్రకటించారు. కేంద్ర సహకారం ఉన్నా లేకున్నా, మెట్రోను విస్తరిస్తామని సీఎం స్పష్టం చేశారు. మైండ్ స్పేస్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 31 కిలోమీటర్ల మేర నిర్మించనున్న మెట్రో పనులకు సీఎం కేసీఆర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకూ 31 కి.మీ. మేర మెట్రో లైన్‌ను నిర్మించనున్నారు. రూ.6,250 కోట్ల అంచనాతో ఈ మెట్రో నిర్మాణం జరగనుంది. వచ్చే మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్మాణం పూర్తయితే ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల్లోనే వెళ్లవచ్చు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ పోలీసు అకాడమీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మైండ్ స్పేస్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు సుమారు 31 కిలోమీటర్ల దూరం వందకు వంద శాతం రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ, జీఎంఆర్ నిధులతో ప్రారంభం చేసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అందరికీ హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నానని కేసీఆర్ చెప్పారు. హైదరాబాద్‌ను విద్యుత్ కట్స్ లేని నగరంగా తీర్చిదిద్దామని అన్నారు. గ్రిడ్‌లతో హైదరాబాద్‌ను అనుసంధానం చేశామని అన్నారు. అందుకే ఇక కరెంట్ పొమ్మన్నా పోదని స్పష్టం చేశారు. హైదరాబాద్ సుప్రసిద్ధమైన నగరం. ఒక సందర్భంలో దేశ రాజధాని ఢల్లీ కంటే కూడా వైశాల్యంలో, జనాభాలో పెద్దదిగా ఉన్న నగరం హైదరాబాద్. ఇది చరిత్ర చెప్తున్నటువంటి సత్యం. హైదరాబాద్

మిగతా 2లో..

కిడ్నాపర్ చెర నుండి... యువతిని రక్షించిన పోలీసులు

అమ్మాయి తండ్రికి ఫోన్ చేయడంతో..

సిగ్నల్స్ ఆధారంగా గుర్తింపు

- 100 మందితో వచ్చిన మిస్టర్ టీ ఓనర్ నవీన్ రెడ్డి
- ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం
- దుండగుల అరెస్ట్..అమ్మాయికి రక్షణ

రంగారెడ్డి డిసెంబర్ 9 (యదార్థవాది) జిల్లాలోని ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించిన కిడ్నాప్ కేసులో పోలీసులు ఎట్టకేలకు కిడ్నాపర్‌ను పట్టేసుకున్నారు. మాధ్యాహ్నం సమయంలో 100 మందితో వచ్చిన మిస్టర్ టీ ఓనర్ నవీన్ రెడ్డి నానా హంగామా చేసి అమ్మాయిని కిడ్నాప్ చేయటంతో ఈ కేసు నగర మంతా చర్చనీయాంశంగా మారింది. అయితే మధ్యాహ్నం నుంచి అమ్మాయిని ఎక్కడికి తీసుకెళ్లారు. ఏం చేశారు, అంటూ అమ్మాయి తరపు బంధులు తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేశారు. అటు పోలీసులపై తీవ్ర ఆరోపణలు చేశారు. నవీన్ రెడ్డికి సంబంధించిన ఆస్తులు ధ్వంసం చేశారు. చివరికి.. అమ్మాయి తన తండ్రి దామోదర్‌కి ఫోన్ చేసింది వైశాలి. తాను సిటీలోనే

మిగతా 2లో..

ముంచుకొస్తున్న మాండూస్ తుఫాన్

- అప్రమత్తం అయిన తమిళనాడు ప్రభుత్వం
- ఎపిలో పలుజిల్లాల్లో అధికారుల అప్రమత్తం

న్యూఢల్లీ డిసెంబర్ 9 (యదార్థవాది) బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుఫాను శుక్రవారం తెల్లవారుజామున తీవ్ర తుఫాన్‌గా రూపు మార్చుకుని తీరం వైపు దూసుకొస్తోంది. దాంతో భారత వాతావరణ కేంద్రం అధికారులు తమిళనాడులోని మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేశారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న

మిగతా 2లో..

కాంగ్రెస్ విజయాలను...

తక్కువగా చూపిస్తున్న మోడీ మీడియా

- మోడీని ఢీల్లీ ప్రజలే చీత్కరించారు
- హిమాచల్‌లో బిజెపిని తిరస్కరించారు
- సోనియా బర్త్‌డే వేడుకల్లో పిసిసి చీఫ్ రేవంత్

హైదరాబాద్ డిసెంబర్ 9 (యదార్థవాది) ప్రధాని నరేంద్రమోడీని ఢల్లీ ప్రజలే వద్దనుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఢల్లీ మున్సిపాలిటీలో

మిగతా 2లో..

తెలంగాణతో... కెసిఆర్ కు తెగిన బంధం

- మరోమారు సెంటిమెంట్‌తో మోసం చేసే ఎత్తుగడలు
- నల్లగొండలో ప్రజాగోస' బిజెపి భరోసా యాత్రలో ఈటెల

నల్గొండ డిసెంబర్ 9 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్రాన్ని చక్కదిద్దే సత్తా లేదుగాని, దేశాన్ని బాగు చేస్తానని కెసిఆర్ అంటున్నాడని అని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు కేసీఆర్ ప్రభుత్వంపై ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడే కేసీఆర్‌కు తెలంగాణకు బంధం తెగిపోయిందన్నారు. టీఆర్ఎస్ పార్టీ, సజ్జల రామకృష్ణారెడ్డి కూడ బలుక్కుని మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌లో లేవనెత్తుతున్నారు. ఆ సెంటిమెంట్‌తో మళ్ళీ

మిగతా 2లో..

దేశం కోసం.. బిఆర్ఎస్ ఆవిర్భావం

21 ఏండ్ల అనుభవం, 60 లక్షల మంది సుశిక్షితులైన సైనికులు, దేశ తలరాతను మార్చేందుకు నడుం బిగించారు : కెసిఆర్

హైదరాబాద్ డిసెంబర్ 9 (యదార్థవాది) బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పూజలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. సీఎంతోపాటు జేడీఎస్ చీఫ్ కుమారస్వామి, సినీ నటుడు ప్రకాశ్ రాజ్, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మందలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు,

మిగతా 2లో..

టిఆర్ఎస్ పీడ విరగడైంది

- హామీలను తుంగలో తొక్కిన కెసిఆర్
- రైతులకు ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్
- ప్రధాని ఆవాస్ ఇళ్ల లెక్కలు చెప్పాలి
- పాదయాత్రలో బండి సంజయ్ డిమాండ్

జగిత్యాల డిసెంబర్ 9 (యదార్థవాది) టీఆర్ఎస్ రద్దుతో తెలంగాణకు కేసీఆర్ పీడ పోయిందని.. పార్టీ పేరులో తెలంగాణను తీసేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో బండి సంజయ్ మాట్లాడారు. ఇక్కడ చెల్లని రూపాయి ఢల్లీలో చెల్లుతుందా అని టీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేశారు. దేశానికి వ్యతిరేకంగా ఉండే వారంతా దొంగల ముఠాలా బయల్దేరారని

మిగతా 2లో..

హైదరాబాద్‌లో ఇండియన్ రేసింగ్

నేడు రేపు హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్,డిసెంబర్9 (యదార్థవాది) హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లో శని, ఆదివారాల్లో ఇండియన్ రేసింగ్ లీగ్ జరుగనున్నది. ఈ నేపథ్యంలో శనివారం 10వ తేదీ రాత్రి వరకు ట్యాంక్‌బండ్ పరిసరాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కార్ రేసింగ్ లీగ్ , నెక్లెస్ రోటరీ నుంచి తెలుగు తల్లి జంక్షన్, సెక్రటేరియట్ నుంచి ఎన్టీఆర్ గార్డేన్, మింట్

మిగతా 2లో..

ఏపీలో పెరిగిన.. అన్నదాతల ఆత్మహత్యలు

తెలంగాణలో గణనీయంగా తగ్గుదల

రాజ్యసభలో కేంద్రమంత్రి తోమర్ వెల్లడి



న్యూఢల్లీ,డిసెంబర్ 9 (యదార్థవాది) దేశంలో ఆత్మధికంగా రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానం ఉందని కేంద్రం తెలిపింది. దేశంలో అనేక రాష్ట్రాల్లో రైతుల

మిగతా 2లో..

పోలవరం అమరావతి...

రెండు కళ్ళను పొడిచేసిన జగన్

తన దోపిడీ ఎవరికీ తెలియదని జగన్ అనుకున్నాడు

- బాపట్లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్న చంద్రబాబు
- సీఎం జగన్ పాలనపై విమర్శనాస్త్రాలు
- ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ ఇంటికేనని వెల్లడి

బాపట్ల డిసెంబర్ 9 (యదార్థవాది) టీడీపీ అధినేత చంద్రబాబు బాపట్లలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో జగన్ పాలనలో అన్నీ పెరిగాయని, నిత్యావసరాల ధరలు సహా కరెంట్ బిల్లులు, ఇంటిపన్నులు, ఆర్టీసీ చార్జీలు, పెట్రో ధరలు, మద్యం ధరలు పెరిగాయని వివరించారు. నాణ్యత లేని మద్యంతో ఆడబిడ్డల తాళి తెంచుతున్నారని మండిపడ్డారు. ఇవన్నీ చూసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని పెట్టామని చంద్రబాబు వెల్లడించారు. "మీకు రూ.10 రూపాయాలు ఇచ్చి రూ.100 రూపాయాలు దోచేస్తున్నాడు ఈ దొంగ ముఖ్యమంత్రి. తన దోపిడీ ఎవరికీ తెలియదని జగన్ అనుకున్నాడు... కానీ ప్రజలకు తెలిసిపోయింది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ ఇంటికి పోవడం ఖాయం. విభజనలో అనేక ఇబ్బందులు ఉన్నా ఏ కష్టం, ఇబ్బందులు పెట్టకుండా పాలన చేశాను. నాడు రోడ్లు బాగున్నాయా లేవా... ఇప్పుడు ఎందుకు ఇలా ఉన్నాయి? రోడ్ల దెబ్బకు నా నడుం కూడా పోయింది... కానీ రాష్ట్రాన్ని కాపాడాలనే సంకల్పంతో పోరాడుతున్నా. జగన్ రెడ్డి ఈ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడు. నాడు అమరావతి

మిగతా 2లో..

ఇందిరా పార్కు వద్ద ధర్నాలు చేశారు. హైదరాబాద్‌లో ఏ బస్తీకి వెళ్లినా చాలా భయంకరమైన మంచినీటి బాధలు చూశాం అనుకుంటాం. కృష్ణా, గోదావరి నుంచి నీటి సరఫరా పనులు నత్తనడకన నడిచాయి. అవన్నీ క్లియరెన్సులు సాధించి మంచినీటి వసతి ఏర్పాటు చేసుకున్నాం. కృష్ణ పాటు కరెంట్ పోని పరిస్థితి చేసుకున్నాం. హైదరాబాద్‌ను పవర్ ఐలాండ్‌గా మార్చాం. హైదరాబాద్ నగరం పవర్ సెక్టార్‌లో అనుసంధానం అయింది. న్యూయార్క్, లండన్, పారిస్‌లో కరెంట్ పోవచ్చు కానీ హైదరాబాద్‌లో మాత్రం కరెంట్ పోదు. ఇటువంటి అద్భుతమైన నగరంగా తయారు అవుతోంది అని కేసీఆర్ పేర్కొన్నారు. గొప్ప గొప్ప పరిశ్రమలు హైదరాబాద్‌లో కొలువుదీరు తున్నాయి. పరిశ్రమల రంగంలో ముందుకు దూసుకుపోతున్నాం. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లతో ట్రాఫిక్ కష్టాలు తీర్చుకుంటున్నాం. ఆఫ్ సీన్స్, రియల్ ఎస్టేట్ రంగంలో నిలువరులు నడలిచి దంతో నిర్మాణం రంగం పుంజుకుంది. చాలా గొప్పగా ముందుకు పరుగెడుతున్నాం. ఎయిర్‌పోర్టులో ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. రెండో దన్ వే కూడా వస్తుంది. ఆ విధంగా ఈ మెట్రో రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఈ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసుకుని అందుబాటులోకి తీసుకువస్తామని కెసిఆర్ ప్రకటిం చారు. పేదల ఆధీనంలో ఉన్న భూములు గురించి మేం లుబాటు కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కోరారు. ఆ సమస్యను కూడా పరిష్కారం చేస్తాం. కరోనా వల్ల మేం లుబాటు తగ్గినప్పటికీ ఇప్పటిష్ఠానే కోలుకుంటున్నాం. ప్రపంచంలో కాలుష్య రహిత మైనటువంటి, ట్రాఫిక్ కేసీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగర ఎమ్మెల్యేలు, మంత్రులు, ముందుకు పురోగమిస్తున్నారు. కేటీఆర్ అధ్వర్యంలో మరిన్ని విజయాలు సాధించాలిన అవసరం ఉంది. అద్భుతమైన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలి. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుంది మెయికాదు. ప్రపంచలోనే ఒక అద్భుతమైన నగరంగా పేరు ప్రభ్యాతులు కలిగిన ఉన్న హైదరాబాద్‌ను మరింత తీర్చుదిద్దుతాం. పచ్చదనంలో మనం పురోగమించాం. పరల్ గ్రీన్ సిటీ బెస్ట్ అవార్డు మనకే రావడం జరిగింది. ఇంకా ఎన్నో అవార్డులు హైదరాబాద్ సొంతం అయ్యాయి. ఫతుల్ గూడలో నిర్మించిన స్మశాన వాటిక అద్భుతంగా ఉందని చెప్పే గర్వపడ్డాను. మనం ఎంత చేసినా ఇంకా తక్కువే. చాలా మంది లక్షల సంఖ్యలో హైదరాబాద్ జనాభాను పెంచుతున్నారు. తగురీతిలో మురుగు నీటి, మంచినీటి సదుపాయాలు కల్పించకోవాలి. జనాభా పెరుగుదకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించకోవాలి. ప్రాథమిక అవసరాల్లో ముందు ఉందాలి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అర్థిక ప్రోత్సహ ఇస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తలసాని, కెటిఆర్, మహమ్మద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి,ఎంపిలు కేశవరావు, రంజిత్ రెడ్డి,మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం.. బిఆర్ఎస్ ఆవిర్భావం

మొదటిపేజీ తరువాయి..

ఎంపీ సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మంత్రులు కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు తెలంగాణ భవన్‌కు చేరుకున్న సీఎం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.తె లంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ఇప్పుడు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారింది. 21 ఏండ్ల అనుభవం, 60 లక్షల మంది సుశిక్షితులైన సైనికులు కలిగి భారతదేశ ఉలారతను మార్చేందుకు నడుం బిగించారు. 'తెలంగాణను ఏ విధంగా నైతే అభివృద్ధి చేసుకొన్నామా.. అదే విధంగా దేశాన్ని బాగుచేసుకొనేందుకు కదులుదాం' అని సీఎం కేసీఆర్ దసరా రోజు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. 'మన పార్టీ పేరు ఇకపై భారత రాష్ట్ర సమితి' అని నాడు ప్రకటించారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. పేరు మార్పునకు ఆమోదిస్తున్నట్టు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు గురువారం లేఖ రాసింది. దీంతో టీఆర్ఎస్ నేటి నుంచి బీఆర్ఎస్‌గా అవతరించింది.

హైదరాబాద్‌లో ఇండియన్ రేసింగ్

మొదటిపేజీ తరువాయి..

కంపౌండ్, ఐమాక్స్ వరకు కొనసాగనుంది. దీంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, ఐమాక్స్ థియేటర్ వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. లుంబినీ, ఎన్టీఆర్ గార్డెన్ మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ట్రాఫిక్ ఆంక్షలు ఇలా ఉంటాయి. నెక్లెస్ రోడ్డులో పీపీ విగ్రహం (ఖైరతాబాద్) వైపు నుంచి నెక్లెస్ రోటరీ వైపు ట్రాఫిక్ అనుమతి లేదు. పీపీ విగ్రహం వద్ద షాదన్ కాలేజ్, రవీంద్రభారతి వైపు మళ్లిస్తారు. బుద్ధభవన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలకు అనుమతి లేదు. ఈ వాహనాలను నల్లగుట్ట జంక్షన్ నుంచి రాణిగంజ్, ఐమాక్స్‌బండ్ వైపు మళ్లిస్తారు. రసూల్‌పురా, మినిస్టర్ రోడ్డు నుంచి నెక్లెస్ రోటరీ వైపు నల్లగుట్ట మీదుగా వచ్చే వాహనాలను, నల్లగుట్ట జంక్షన్ వద్ద రాణిగంజ్ వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి తెలుగు తల్లిజంక్షన్, ట్యాంక్ బండ్ వైపు వాహనాలకు అనుమతి లేదు. ఈ వాహనాలను పై ఓవర్ పైనుంది కట్టమైసమ్మ ఆలయం, లోయర్ ట్యాంక్‌బండ్ వైపు మళ్లిస్తారు. ట్యాంక్‌బండ్, తెలుగుతల్లి జంక్షన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వాహనాలకు అనుమతి లేదు. తెలుగు తల్లి జంక్షన్ నుంచి ఇక్బాల్ మినార్, రవీంద్ర భారతి జంక్షన్ వైపు మళ్లించనున్నారు. టీఆర్‌కే భవన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను తెలుగు తల్లి జంక్షన్ నుంచి ఇక్బాల్‌మినార్, రవీంద్ర భారతి జంక్షన్ వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ జంక్షన్ నుంచి మింట్ కంపౌండ్ వైపు వాహనాలను అనుమతి లేదు. ఈ వాహనాలను రవీంద్ర భారతి జంక్షన్ వైపు మళ్లిస్తారు. ఖైరతాబాద్ బడా గణేష్ వైపు నుంచి ఫ్రీలెఫ్ట్ ఫ్రమ్, నెక్లెస్ రోటరీ వైపు వాహనాలకు అనుమతి లేదు. ఈ వాహనాలను బడా గణేష్ వద్ద రాజ్‌దూత్ లైన్‌లోకి మళ్లిస్తారు.

కిడ్నాపర్ చెర నుండి... యువతిని రక్షించిన పోలీసులు

మొదటిపేజీ తరువాయి..

ఉన్నారని తెలిసిన వైనాలి సేవ్‌గానే ఉన్నారని చెప్పింది. తన గురించి అందోళన చెందవద్దని చెప్పింది. దీంతో పోస్ కొద్దిగా తగ్గింది. ఆతరువాత పోలీసులు ఆమె ఉన్న చోటును గుర్తించారు. సినిమాల్లో చూపించిన విధంగా హంటాహంటిన వాళ్లున్న ప్లేస్‌కి వెళ్లి కిడ్నాపర్లను పట్టుకున్నారు. వైనాలిని వాళ్ల నుంచి రక్షించారు.తర్వాయం తాల్ మున్సిపల్ పరిధిలోని రాగన్నగూడలో నివసిస్తున్న వైనాలి అనే యువతి డెంటల్ డాక్టర్‌గా పనిచేస్తుంది. కాగా.. వైనాలి ఇంటికి మిస్టర్ టీ ఓనర్ నవీన్ రెడ్డి వచ్చి దౌర్జన్యం చేశారు. దాదాపు 100 మంది రౌడీలతో కలిసి వచ్చి నానా హంగామా సృష్టించారు. ఇంట్లో ఉన్న ఫర్నిచర్ విరగ్గొట్టారు. యువతి ఇంటిని పూర్తిగా ధ్వంసం చేశారు. అనంతరం రౌడీలు వైనాలిని బలవంతంగా కారులో ఎక్కించుకొని వెళ్లిపోయారు. అడ్డువచ్చిన యువతి తల్లిదండ్రులనే కాకుండా పక్కింటి వారిని కూడా తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో యువతి తల్లిదండ్రులతో పాటు పలుపురికి తీవ్ర గాయాలయ్యాయి. పీళ్ల దౌర్జన్యంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా భయాందోళన వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే ఇబ్రహీంపట్నం ఏసీపీ ఉమామహేశ్వర రావు హంటాహంటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించిం.. తమ సిబ్బందిని పలు బృందాలుగా విభజించి.. గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు ఈ కిడ్నాప్ కేసును తక్కువ సమయంలోనే ఛేదించారు. గతంలోనే నవీన్ రెడ్డిపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో యువకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. అయినప్పటికీ యువతిని కొంతకాలంగా నవీన్ రెడ్డి వేధిస్తున్నాడని చెబుతున్నారు. నవీన్ రెడ్డి కొంతమంది మనుషులతో తమ ఇంటికి వచ్చి గొడవ చేస్తున్న సమయంలో పోలీసులకు, 100కు కాల్ చేసినా స్పందించలేదని యువతి తల్లిదండ్రులు ఉదయం ఆరోపించారు.

టిఆర్ఎస్ పీడ విరగడైంది

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. దేశంలో పార్టీ పెట్టినప్పుడు రాష్ట్రంలో ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్రానికి ప్రధానమంత్రి ఆహా యోజన కింద కేంద్రం ఎన్ని ఇండ్లు ఇచ్చింది..? దమ్ముంటే బెహరం ఇండ్లు ఎన్ని ఇచ్చారో కేసీఆర్ లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలను ఇచ్చిన హామీలు ఏం నెరవేర్చారో ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఇటీవల పంజాబ్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి బందారం బయట పెడితానని కేసీఆర్ దీనిపై దొంగ దీక్ష ని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేసినవి.. ఇక దేశాన్ని మోసం చేయాలనుకుంటున్నవా అంటూ అందుకున్నారు. మిషన్ భగీరథ పైపులు కేసీఆర్ ఫ్యామిలీ నుంచే వస్తాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రాగానే గల్ఫ్ బాధితులను ఆదుకునేందుకు ప్రత్యేక పథకం తీసుకొస్తామని బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో రంగం తెలంగాలు పోవాలి.. దమల్ ఇంజన్ సర్కార్, కమలం పికసించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే అందరికీ ఉచిత విద్య, వైద్యం అందిస్తామన్నారు. నిలువ నీడ లేని పేదలకు ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లలో తేమ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఎరువులకు కేంద్రం సబ్సిడీ ఇస్తోందన్నారు. రాయగంలం ఎరువుల ఫ్యాక్టరీ తెరిపించిన ఘనత మోదీదని అన్నారు. అలాగే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మీరు తెరిపిస్తారా.. మేము తెరిపించాలా..? అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నవాల్ చేశారు. కొండగట్టు ప్రమాద బాధితులకు ఇప్పటివరకూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ వాళ్ల గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే గత ప్రభుత్వాలు అమలు చేసిన మంచి సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ముప్పై గ్రామాలకు సరిపోయేత కరెంటును ఫామ్ హౌస్ లో కేసీఆర్ వాడుకున్నారని విమర్శించారు. మెట్రో పక్కన తన భూములకు ధరలు రావాలని..కేసీఆర్ మళ్లీ మెట్రో కావాలని అంటున్నారని బండి సంజయ్ ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర జగిత్యాల జిల్లాలో కొనసాగుతోంది. ఇవాళ 12వ రోజు పాదయాత్రను కోరుట్ల మండలం వేంపేట నుంచి ప్రారంభించారు. ఈ క్రమంలో రైతుల సమస్యలు పరిష్కరించాలని, రైతు ఉద్యమ నాయకులు బద్దం ప్రేమ్‌నార్ రెడ్డి సంజయ్ కి వినతి పత్రం సమర్పించారు. పసుపుకు క్వింటాల్ కు 15 వేల మద్దతు ధర కల్పించాలని, వెయ్యి ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరి ధాన్యం తూకంలో జరుగుతున్న మోసాలపై, రైతుల అక్రమ అరెస్టులపై ప్రభుత్వాన్ని నిలదీయాలని రైతు నేతలు బండి సంజయ్ ని కోరారు.

పోలవరం అమరావతి... రెండు కళ్లను పాడిచేసిన జగన్

మొదటిపేజీ తరువాయి..

టిల్లు పెట్టినప్పుడు జగన్ రెడ్డి సభలో ఒప్పుకున్నాడు. ఇక్కడ ఉండే కోన రఘుపతిని కూడా ఒప్పుకున్నాడు. జగన్ను నమ్మి మోసపోయింది..? స్టాపెక్ ఎమ్మెల్యే నమాగాను చెప్పాలి. నా ప్రాణం నమానంగా పోలవరం ప్రాజెక్టును చూశాను. జగన్ రాగానే రివర్స్ టెండర్ అని ప్రాజెక్టును గోదావరిలో ముంచేశాడు పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు అని చెప్పాను. జగన్ ఆ రెండు కళ్లను పొడిచేశాడు.న్యాక్షకు రంగులమేసే పార్టీ కావాలా.. ప్రమాణాలు పెంచే పార్టీ కావాలా? ఆనంతపురంలో ఓ టీచర్ గుండు చేయించుకుంటే షేమియల్ రికగ్నిషన్ లో అలెండెన్స్ పడలేదు. టెక్నాలజీలో నమ్మకం ఉంటే టెక్నాలజీని మార్చాలి...కానీ సైకో సీఎం ఆ టీచర్ ను సస్పెండ్ చేశారు. రాష్ట్రంలో పోలీసులను అడ్డు పెట్టుకుని లేస్తే కేసు..కూర్చుంటే కేసు పెడుతున్నారు. ఆఖరికి కోన రఘుపతిని భార్యపై కూడా కేసు... కొందరు కళంకిత అధికారుల తీరే దీనికి కారణం. బాపట్లలో ఎమ్మెల్యే అనిత, దంచా పెరిగిపోయాయి. ఇక్కడ లేఔట్ వెయ్యాలంటే రూ.10 లక్షల కప్పం కట్టాల్సిందే. బాపట్ల పట్టణ నడిబొమ్మన ఉన్న పేరం గడియాలం నాయుడు తుర్రుస్తంపై వైసీపీ నేతలు కన్నేసారు. అంగన్ వాడీ సూపర్ జైజర్ పోస్టులకు రూ.5 లక్షలు, ఆయా పోస్టులకు రూ. 2 లక్షలు వసూలు చేశారు. పట్టణంలో అండర్వర్ డ్రెయిన్ సెంటర్ లో రోడ్డు పక్కనే ఉన్న స్థలం తక్కువ ధరకే అమ్మాలని యు మనిపై ఒత్తిడి తెచ్చారు. ఒప్పుకోలేదని మునిసిపాలిటీ వారికి చెప్పి స్థలం ముందు మరుగుదొడ్డు పెట్టించారు. బాధితులు కోర్టుకు వెళ్లారు. బాపట్లలో పెట్రోల్ బంకు కోసం ఒకే ఒకటి ఉంది. తన పెట్రోల్ బంక్ కోసం ఇతర బంకులు అన్నీ మూయించిన మక్తి ఈ ఎమ్మెల్యే. పాత బస్టాండ్ లో ఉన్న పెట్రోల్ బంకును మిస్సరం పేరుతో తొలగించారు. ఇంత అవినీతి చేసి చేసి ఏం చేస్తారు... తిని తిని అన్నది అరగకుండా పోతుంది. ఆఫ్ లేరో మేస్తే దూడ గట్టున మేస్తుందా... జగన్ అవినీతి చేస్తుంటే కోన ఫ్యామిలీ గా ఉంటారా...? 1999 తరువాత బాపట్లో టీడీపీ గెలవలేదు. ఇప్పుడు ఇంచార్జ్ గా వరుసు పెట్టారు. అయినను గెలిపించాలని ప్రజలను కోరుతున్నాను.వర్షాను గెలిపించే బాధ్యత మీది... అభివృద్ధి చేసే బాధ్యత నాదీ అని చంద్రబాబు స్పష్టం చేశారు.

తెలంగాణతో... కెసిఆర్ కు తగిన బంధం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రజల్ని కేసీఆర్ మోసం చేయలేరని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.కేసీఆర్ ప్రభుత్వం 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రతిపక్ష పార్టీల మీద దాడులు చేస్తూ సమస్యల పరిష్కారాన్ని పక్కదోవ పట్టిస్తుందని విమర్శించారు. సుర క్షితంగా సుబిక్షంగా పాలించే నట్ల బీజేపీకి మాత్రమే ఉందని గుజరాత్ ఎన్నికలు మరోసారి నిరూపించాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏగిరేం కాషాయ జెండా మాత్రమే అని స్పష్టం చేశారు. నల్గొండ జిల్లాలో గ్రామ గ్రామాన ప్రజా భరోసా యాత్రతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని తెలిపారు. నల్గొండ నియోజకవర్గంలో నిర్వహించే ప్రజాగోస ' బీజేపీ భరోసా యాత్ర బ్లైక్ క్యాపిటల్ తీటల ప్రారంభించారు. అనంతరం పానగల్లులోని పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నర్సరీ పనులను వారంలో పూర్తి చేయాలి

మండల అభివృద్ధి అధికారి రమేష్

తాండూరు డిసెంబర్ 9 (యుదార్థవాది) నర్సరీ పనులను తరితగతిన పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి యం. రమేష్ నర్సరీ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండల అభివృద్ధి అధికారి యం. రమేష్ ఖిల్లాశాద్ మండల పరిధిలోని మంతకోన్ గౌడ్ గ్రామం, మంతకోన్ గౌడ్ తండాలు పర్యటించి నర్సరీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ పనులను మండల పరిధిలోని ప్రతి గ్రామంలో నేనుంతం చేయాలని నర్సరీ నిర్వాహకులకు ఆదేశించారు. మొక్కలకు అవసరమైనంత నీరు అందించాలని పేర్కొన్నారు. నర్సరీ పనులలో నాణ్యత పాటించాలని వెల్లడించారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని... సందర్శించిన ఐర్లాండ్ ప్రతినిధుల బృందం

విశాఖపట్నం డిసెంబర్ 9 (యుదార్థవాది) ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని ఐర్లాండ్ దేశ మేధావుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి వి జి డి.ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఏయూ పాలకమండలితో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా సేనేటర్ మల్కం బైరన్ మాట్లాడుతూ విద్యారంగంలో పెట్టుబడులు మంచి ఫలితాలను ఇస్తాయన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఏయూ చేస్తున్న కృషిని అభినందించారు. కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.ఏ యు వి సి. ఆచార్య పి వి జి డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం.విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తుంద న్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రోత్సహిస్తున్న విధానాన్ని వివరించారు. మానవ విద్యా విధానాన్ని అమలు చేస్తూ మిళితం చేస్తూ విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఏయూలో అమెరికన్ కార్నర్ ఐసీసీ సెంటర్లో ఇప్పటికే సేవలు అందిస్తున్నామని ఐరియాండ్ సెంటర్ నెలకొల్పాలని ఆహ్వానించారు. స్టాక్‌హెం ఇంకుబేషన్ రంగాలను ప్రారంభిస్తున్నామన్నారు. లైంటోట్ విధానంలో విద్యను అందించడం జరుగుతుందన్నారు.

కాంగ్రెస్ విజయాలను... తక్కువగా చూపిస్తున్న మోడీ మీడియా

మొదటిపేజీ తరువాయి..

ఓటమి పాలైందని చెప్పారు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఢల్లీ మున్సిపాలిటీతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఉప ఎన్నిక జరిగితే గుజరాత్ తప్ప అన్ని చోట్ల బీజేపీ ఓడిపోయిందని అన్నారు. అయినా అన్నింట్లో గెలిచినట్లు ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. హిమాచల్ ప్రదేశ్ ప్రజలు బీజేపీకి వ్యతిరేకంగా ఓటేసి కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని రేవంత్ చెప్పారు. అయితే బీజేపీ అనుకూల మీడియా మాత్రం కాంగ్రెస్ గెలుపును చిన్నది చేసి చూపే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదిలా ఉంటే సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ ముగా రక్తదాన శిబిరం, పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని రేవంత్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రమాద బీమా ఇస్తున్నామన్న ఆయన.. ఇవాళ 100 కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశామని అన్నారు. ఏఐసీసీ సెక్రటరీ నదీమ్ జావేద్ తో పాటు మాజీ మంత్రులు, ఇతర నేతలు సోనియా పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు గాంధీ కుటుంబ నేతలకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు చోట్ల వృద్ధాశ్రమాలకు వెళ్లి అక్కడి వారికి తమ వంతు సేవలు అందించారు. ఇంకొన్ని చోట్ల అన్నదాన, రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. హైదరాబాద్ నగరంలోని బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావిద్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, వల్లు రవి ప్రారంభించారు. రక్తదానం చేసిన నాయకులు, కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలను రేవంత్ రెడ్డి అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావ వేముల మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం, అరవై ఏళ్ల తెలంగాణ పోరాటాన్ని, ఆకాంక్షను గుర్తించిన సోనియా గాంధీ తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఆపాదు జాతీయ సలహా కమిటీ యూపీఏ అధ్యక్షురాలు హోదాలో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, ప్రత్యేక గుర్తింపు అథారిటీ, గ్రామీణ ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టంతో సహా అనేక కీలక చట్టాలు ప్రాణాళికలను అమలు చేయటంలో సోనియా గాంధీ ముఖ్యమైన పాత్ర పోషించారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మళ్లు భట్టి విక్ర మార్క సారథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఇందిరమ్మ, సోనియమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. ప్రత్యేక రాష్ట్ర లక్ష్యాలు సాధించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందని, ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ ఆశయాలు సాధించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ నియోజకవర్గ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంది కాంగ్రెస్ నాయకులు నిదమనూరు వంశీ కృష్ణ మాజీ సర్పంచ్ బొమ్మకంటి హరిబాబు పట్టణ టీసీ సెల్ అధ్యక్షుడు బిట్టా ఉద్దండయ్య కాంగ్రెస్ నాయకులు సంపసాల రామకృష్ణ, అల్లాడి గోపాలరావు, కోట డేవిడ్, రామారావు, అదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు దైవంతో సమానం

గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి

మధిర, డిసెంబర్ 9 (యుదార్థవాది): వైద్యోనారాయణో హరిః అన్న సూక్తి ప్రకారం ప్రాణం పోసేది బ్రహ్మ అయితే పునర్జన్మనను ఇచ్చేది వైద్యుడు' అని గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి,సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ దంపతులు అభివర్ణించారు.శుక్రవారం బంధిపై వెళ్ళు తున్న దెందుకూరు పీహెచ్సీ వైద్యులు డాక్టర్ శశిధర్,డాక్టర్ వెంకట్ష్,లను కోట వెంకటకృష్ణ దంపతులు,గ్రామ పెద్దలతో కలిసి డాక్టర్స్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వెంకటకృష్ణ దంపతులు మాట్లాడారు.తల్లిదండ్రులు,గురువుల తర్వాత దేవుడిగా భావించేది వైద్యులనే అని చెప్పారు.ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా వైరస్ను ఎదురొడ్డి ముందుండి పోరాడని,తమ ప్రాణాలను పణంగా పెట్టి వేలాది మందిని కాపాడారని చెప్పారు.అలాగే గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం పై అవగాహన స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిరంతరం సూచనలు చేస్తున్న డాక్టర్ మనోరమ,డాక్టర్ కే సుచిత,సాధారణ కాన్పులు చేస్తున్న స్టాఫ్ నర్సు బృందం రజిని,సుజనకి అల్ల రమాదేవి, చావ వేణు, అయితం ప్రసాద్ రావు, కర్రవాది అప్పారావు, అయితం వెంకటేశ్వరరావు,యుద్ధవల్లి నంగయ్య తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పీహెచ్సీ ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

11న వన భోజన ఆహ్వానం

గౌడ సంఘం నాయకుల పిలుపు

తిరుపతి, డిసెంబర్ 9 (యుదార్థవాది): తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడు గ్రామం ముక్కోటి లోని అగస్త్యేశ్వర దేవాలయం నందు ఈనెల 11వ తేదీ ఉదయం 9 గంటలకు నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు 19వ కార్తిక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తిరుపతి జిల్లా ఈడిగ గౌడ సంఘం అధ్యక్షులు యార్లగడ్డ గోపి గౌడ్ పిలుపునిచ్చారు . స్థానిక డ్రైస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముక్కోటి అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో జరుగనున్న ఈ కార్యక్రమంలో ముందుగా నర్సేశ్వరుని దర్శించుకుని,ధ్వాన్స్, పాటల, ఆటల పోటీల తోపాటు వివాహ పరిచయవేదిక కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. ముఖ్య అతిథులుగా తమ కులస్తులు మాజీ ప్రజాప్రతినిధులు కే.శే. కృష్ణమూర్తి గౌడ్, కే.వాజే గౌడ్ ,గౌ శీనివాస గౌడ్, లక్ష్మీ శైలజ గౌడ్ , కృష్ణమూర్తి గౌడ్ తదితర సమూహం ఇతర రాష్ట్రాల నుంచి కూడా విచ్చేయనున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నేతలు శేఖర్ గౌడ్ ,వెంకట సిద్ధులు ,రామ్ కుమార్ ,రామారావు ,ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం....రమణీయం

జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ఠ

చొప్పదండి, డిసెంబర్ 9 (యుదార్థవాది): చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా కమనీయంగా రమణీయంగా వేలాదిమంది భక్తుల సంద్రములో నిర్వహించారు.ఈ మేరకు వేద పండితులు జగన్నాథ విష్ణువర్ధనాచార్యుల వారి శివ్య బృందంతో కనివిని ఎరుగని రీతిలో జ్ఞాన సరస్వతి ప్రతిష్ఠ మహోత్సవాన్ని వేదమంత్రాల సాక్షిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభాన్ని ఆలయ ప్రాంగణం ముందట ప్రతిష్ఠ చేశారు. జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు విద్యార్థులు జ్ఞాన సరస్వతి అమ్మవారితో పాటు లక్ష్మీదేవి లలితా దేవి వినాయకుడు పంచముఖ అంజనేయస్వామి మానస దేవి నవగ్ర హాలను దర్శనం చేసుకొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు. సుమారు పదివేలకు మందికి పైగా భక్తులు ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో కలశాలను ప్రదక్షణగా నిర్వహించి ప్రతిష్ఠ చేయించారు. వేలాది మందికి జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించారు. కరీంనగర్‌లోని మీనాక్షి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం గత నాలుగు రోజులుపాటు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, ఎమ్మెల్యే సతీమణి దీవన, మండల తహసీల్దార్ అంబటి రతన, సింగిల్‌విండో చైర్మన్ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, తన్నీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, ఆల్‌ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాగర్ శ్రీవాల్ రెడ్డి, సరస్వతి ఆలయ కమిటీ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు సింహ్ చలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాస్కర నవ్య కుమార్, సంతోష్ శేఖర్, పుల్లూర లక్ష్మారెడ్డి, గుర్రం అనంతరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, కురుమ చలం రత్నాకర్, మలుమూరి రమేష్, కనకరాజు, నాగోరు మినర్ వినోద్ కుమార్, దేవానంద్, రవికుమార్, మాజీ సైర్మన్ అరెల్లి చంద్రశేఖర్ గౌడ్, శాఖ్షుల్ శ్రీనివాస్ గౌడ్, చానుమంత రెడ్డి, లింగయ్య, పలువురు భక్తులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

(క్రమరం పంచాయతీ రాజ్, నీటిపారుదల, రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ ఇంజనీర్లతో పాటు మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వర్షాలు తగ్గేంత వరకు గ్రామ స్థాయి ఉద్యోగులు, వాలంటీర్ల సేవలు వినియోగించుకుని ఎక్కడికి ఏ కష్టం వచ్చిన వెంటనే అప్రమత్తమై ఆదుకోవాలన్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములో పనిచేసే సిబ్బంది సమాచారం ఎప్పటికప్పుడు ఆయా విభాగాలకు అందించేలా చూడాలన్నారు. ముంపునకు గురయ్యే అవకాశాలున్న గ్రామాలలో సునరూప కేంద్రాల ఏర్పాటు చేయాలని అదేశం చారు. అందులో మసి, ఆహారం, త్రాగునీరు వంటివి అందుబాటులో లేకుండా చూడాలని, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వయో వృద్ధులు, వికిన్న భావితావంతులకు ప్రాధాన్యత కల్పిస్తూ అందరికీ సమాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బంది స్థానికంగానే 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. పంచాయితీ రాజ్ మరియు అర్

అండ్ బి శాఖలు ప్రమాద చెరువులను, రహదారులను ముందుగానే గుర్తించి గ్రే ఏర్పాటు, శ్మాంద బ్యారులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మానవ, పశు ప్రాణ నష్టం జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో అవకాశం లేకుండా పనిచేయాలని సూచనలు చేశారు. ఇప్పటికే అన్ని రేషన్ షాపులకు నిత్యావసర వస్తువులను తరలించినందున వరద బాధితులకు సకాలంలో చేరవేయలన్నారు. వివరగా మాండస్ తుఫాన్ ను ఎదుర్కొనడానికి యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందా లన్నారు. ప్రజలు కూడా భారీ వర్షాల సమయంలో అత్యవసరం అయితే తప్ప బయట తిరగకుండా అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మల్లారెడ్డి

బచ్చన్నపేట, డిసెంబర్ 9 (యుదార్థవాది): రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా అదేశానుసారం రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాన్ని రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బిజెపి మండల అధ్యక్షుడు ఉమ్మెంతల మల్లా రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు సర్ది సోమిరెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చినటు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, 2018లో ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ఒక లక్ష రూపాయల వ్యవసాయ రుణమాఫీ పద్ధతి సహా సంపూర్ణంగా అమలు చేయాలి. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న ఫసల్ భీమ యోజన పథకాన్ని అమలు చేయకపోవడం రైతులను నిండా ముంచుతున్నారు. వెంటనే ఈ పథకాన్ని తన వంతు క్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలి అన్నారు. అలాగే తెలంగాణలో ధరణి అనే పోర్టల్ తీసుకువచ్చి రైతుల భూములను టిఆరెవిస్ నాయకులు కబ్జా చేస్తున్నారు. రైతులను ప్రతిరోజు ఇబ్బందుల పరి చేయడమే కాక మానసిక శోకిళ గురవుతున్నారు. ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే వారికి నష్టపరహారం కూడ చెల్లించని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే గద్ద దింపాల్సిన అవసరం వచ్చిందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో ప్రయోజనాలు తీసుకువస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను ధరణిలో భూ సమస్యలను సమీక్షించి వెంటనే రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జనగామలో ఎమ్మెల్యే భూ కబ్జాలు ఎక్కువ అవుతున్నాయనిలి ఎక్కువ చూసినా అతని అనుచరులు రైతులను బెదిరించి అక్రమంగా భూములు కబ్జా చేస్తున్నారని వెంటనే ఎమ్మెల్యే అతని అనుచరుల తీరు మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దబ్బగంటపల్లి సర్పంచ్ ముక్కెర కరుణాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు కొంతం స్వామి. ఉప సర్పంచ్ రాపాక రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కీలం కోటి రాజు బీజేపైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్యకు పెద్దపీట : డిఈఓ

రాజేంద్రనగర్, డిసెంబర్ 9 (యుదార్థవాది): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లకు సి.బి.ఐ.టి ఎస్.ఆర్.ఎఫ్ ఫౌండేషన్ సంయుక్తంగా వ్యవసాయపక మీద ఒక రోజు కార్యశాల నిర్వహించారు.రంగారెడ్డి జిల్లాలో 10 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు విద్యార్థుల కుశివారం సి.బి.ఐ.టి కళాశాలలో జరిగిన వ్యవసాయక మీద ఒకరోజు కార్యశాల లకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సుస్సేంద్ర రావు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రాథమికంగా వ్యవసాయికులు కొత్త సాంకేతికతలు వ్యవసాయం తీసుకురావడంలో చూడదగ్గవిలు చివరికి సమాజంలో మార్పులను తీసుకువస్తు రని ఈ మార్పులు ఉత్తమ జీవనశైలి మంచి ఆలోచన ద్వైర్యాన్ని ఇస్తాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి సంబంధించిన వివిధ ప్రభుత్వ విధానాలను ఎలా అమలు

చేస్తోంది అనే విషయాలు చెప్పారు.విద్యార్థులు వినూత్నగా ఆలోచించడం నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు 3డి ప్రింటింగ్ వివిధ ల్యాబ్‌లను సందర్శించారు.మానవ సహిత వాహనం గురుంచి వినరాలు తెలుసుకొన్నారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఆలోచన అయినా సమస్య గుర్తింపు నుంచే మొదలవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మిగతా వారికంటే మంచి ఆలోచనలు ఉంటాయని చెప్పారు. ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ సీబీఐటీ ప్రొఫెసర్ ఉమాకాంత్ చౌదరి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల వినూత్న ఆలోచన సరికిత్త అవిష్కరణకు పురుయపోస్తాయన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ బివిఎన్‌రావు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో గ్రామ యువక పాత్ర ఉందని చెప్పారు. ఎస్‌ఆర్‌ఎఫ్ ఫౌండేషన్ సిబ్బంది కళాశాల ఏఓర్‌ఓ డాక్టర్ జిఎన్‌ఆర్ ప్రసాద్ ప్రొఫెసర్ రామకృష్ణల విద్యార్థిని విద్యార్థుల కలాశాల అధ్యాపకులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 9 (యుదార్థవాది): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ దుర్గిడ్ కాంప్లెక్స్ నందు కరీంనగర్ రూరల్ మండలంలో శుక్రవారం రోజున దివ్యాంగుల దినోత్సవ ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి మధుసూదనాచారి, దుర్గిడ్ కాంప్లెక్స్ హెచ్ఎం రాజమౌళి అధ్యక్షతన పిల్లలకు పండ్లు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ దివ్యాంగులు ఏ విషయంలో తీసిపోరని ప్రతి విషయంలో ప్రతిభ కలిగి ఉంటారని వారిని చిన్నచూపు చూడరాదని వారికి ప్రత్యేక పాఠశాలలో ప్రత్యేకంగా అన్ని పాఠశాలలో సౌకర్యం కల్పించడం జరిగిందని తెలియజేయడం జరిగింది. అలాగే ప్రభుత్వం నుండి అన్ని అలవెన్సులు స్కాలర్ షిప్ లు అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి దివ్యాంగుల పిల్లలు వికలాంగుల పిల్లలు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఐఆర్పి గంగాధర్ రాజు సిఆర్పి రవిచందర్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవినీతిని అంతం చేద్దాం

అవినీతి వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా వాక్



హైదరాబాద్, డిసెంబర్ 9 (యుదార్థవాది): సమాజంలో అవినీతి నిర్మూలన కోసం పనిచేస్తున్న యూత్ ఫర్ యూంత్ కరప్షన్ సంస్థ ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవ సందర్భంగా నెక్లెస్ రోడ్ లో అవినీతి నిర్మూలనకు వ్యతిరేకంగా వాక్ నిర్వహించారు. అవినీతి నిర్మూలిద్దాం, సమాజాన్ని మారుద్దాం అని వందలాది మంది విద్యార్థులు, యువత నినాదాలు ఇస్తూ వాక్ కొనసాగించారు..

ఈ అవినీతి వ్యతిరేక వాక్ ను తెలంగాణ మాజీ చీఫ్ అడిషనల్ సెక్రటరీ, రెడ్ క్రాస్ సైర్మన్ అజయ్ మిశ్రా తెందా ఊని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో అవినీతి క్యాన్సర్ లా పెరిగిపోతుందని, దానిని నిర్మూలించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అవినీతి పెరగడం వల్ల విలువలు తగ్గిపోయి, చెదు రాజ్యమేలుతుందన్నారు. యూత్ ఫర్ యూంత్ కరప్షన్ సంస్థ గత పది సంవత్సరాలుగా అవినీతి నిర్మూలనపై పనిచేసే వారు, ప్రత్యేంచే వారి సంఖ్య తగ్గిపోతుందన్నారు. యూత్ ఫర్ యూంత్ కరప్షన్ సంస్థ అవినీతిని ప్రత్యేంచడమే కాకుండా, నిజాయితీపరులను గుర్తించడం మంచి పరిణామమన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ మంచి సమాజం కోసం పోరాటం చేస్తుందన్నారు. అవినీతి నిర్మూలన కోసం తమ వంతు బాధ్యతగా ఉద్యమం చేస్తానని విద్యార్థులు, యువతతో ప్రతిజ్ఞ చేపించారు.

యూత్ ఫర్ యూంత్ కరప్షన్ సంస్థ పౌండర్ రాజేంద్ర పల్లాటి మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో అవినీతి రహిత సమాజం కోసం వేలాది మందితో పనిచేస్తున్నామన్నారు. యువతలో ప్రశ్నించేతత్వాన్ని అలవర్చేందుకు అవినీతి నిర్మూలన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అవినీతి నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ్ జయరాం, యాక్ట్ బృందం కానుగంటి రాజు, కొన్నె దేవేందర్, కొమటి రమేశ్ బాబు, వరికుప్పల గంగాధర్, జి. హరిప్రకాష్, రాకేశ్, అంజాకర్, మారియా అంతోని దా. ప్రతిభాలక్ష్మి, శివనాగరాజు, కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ హరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు చేసిన చైర్మన్ దంపతులు

ధర్మూర, డిసెంబర్ 9 (యుదార్థవాది): నర్సింగాహూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ కృష్ణ ఆలయంలో శుక్రవారం రోజున నిత్య పూజలు కార్యక్రమంలో పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ సోమ వెంకట్ రెడ్డి పుష్పలత దంపతులు,పత్తిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,పుపహారం, అటుపల బెల్లం సేమ్యా రవ్వ కేసరి వివిధ రకాల ప్రసాదములను అభిషేక కృష్ణుడికి సమర్పించి దర్శించుకు న్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని పరిశీలించి సుందరమైన గుడి నిర్మించారు మాకు అభయ కృష్ణుని దర్శించుకునే భాగ్యం కలిగించినందుకు.ఈ కార్యక్రమంలో నర్సింగాహూర్ గ్రామ సర్పంచ్ కుసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ బద్దం సుధాకర్ రెడ్డి,ధర్మూర్ ఎంఎంఎ డైరెక్టర్ గుండ సత్యనారాయణ రెడ్డి,పత్తిపాక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు,శారద,సాధన, రతిక, రాజమని,లత,ఆలయ కమిటీ సభ్యులు సురకంటి నాగిరెడ్డి, పడకపుర మల్లేశం,సురకంటి వెంకటరెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా రక్తదాన శిబిరం

స్వచ్ఛందంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాపా, డిసెంబర్ 9 (యుదార్థవాది): ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని టీపీసీసీ అధ్యక్షులు ఎనుమల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బోయిన పల్లి గాంధీ ఐడియాజ్ సెంటర్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి టిపిసిసి కార్యదర్శి ఛుట్టల్ బి ఛాట్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు టిపిసిసి అధ్యక్షులు ఎనుమల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. రక్తదానం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందికంటి శ్రీధర్ పాల్గొన్నారు.

గురుస్వామి రుద్రగోనికి సన్మానం

నాగారం టిడిపి అధ్యక్షులు కొండ జంగారెడ్డి

కీసర, డిసెంబరు9, (యుదార్థవాది): నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శివసాయి ఎన్ క్లేవ్ కాలనీలో శుక్రవారం అయ్యప్ప స్వాములు అయ్యప్ప పడి పూజ ఘనంగా నిర్వహించారు.చర్లపల్లి గురుస్వామి రుద్రగోని వెంకటేష్ గౌడ్ 38 రోజుల పాటు 1200 కిలో మీటర్లు మహా పాదయాత్ర నిర్వహించిన శుభ సందర్భంగా ఆయనను టిడిపి నాగారం మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు కొండ జంగారెడ్డి భక్తి శ్రద్ధలతో స్వామినారికి కాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి బొజ్జ నర్సింహ, టిడిపి నాయకులు కొండా సుజాత, నాయకులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

గోకవరంలో... వ్యవసాయ సలహా మండలి సమావేశం

గోకవరం,డిసెంబర్ 9 (యుదార్థవాది): మండల కేంద్రమైన గోకవరం ఎంపీపీ కార్యాలయం నందు ఎంపీపీ సంకర శ్రీవల్లి దీకరాజు అధ్యక్షులు వ్యవసాయ సలహా మండల వైర్మన్ బదిరెడ్డి నాగ వెంకట్ శ్వరరావు అధ్యక్షతన వ్యవసాయ సలహా మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైతులు పాల్గొని పలు సమస్యలు గ్నున బ్యాగ్ లేవని పంట పొలం కళ్ళలో వేసిన మార్పుకి తేమ శాతం 15 16 వస్తుందని ధాన్యం లోడు మిల్లర్ల దగ్గరు వెళ్లిని తర్వాత అక్కడ మిల్లర్ యజమాన్యం మాచురి తేమ శాతం తీస్తున్నారని 22 24 వస్తుందని దీనిపై మిల్లర్ల యాజమాన్య తేమ శాతం ఎక్కువగా ఉన్నందున అదనంగా దబ్బులు గానీ ధాన్యం గాని ఇవ్వాలని రైతులను బెదిరికి గురి చేస్తున్నారని ఎంపీపీ వైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు అలాగే ఈ క్రాప్ నమోదు కొంతమంది రైతులు కాకపోవడంతో రైతులు చాలా ఇబ్బందిని పడుతున్నారని తెలిపారు పండిన పంట అమ్ముకోవడానికి రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు దీనిపై స్థానిక తహశీల్దార్ దివ్యశారతి దృష్టికి ఎంపీపీ వైర్మన్ తీసుకురావడంతో వెంటనే స్పందించి ఈ సమస్యలన్నిటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండల సభ్యులు ఎంపీటీసీలు తోటేటి రమ్యశ్రీ ప్రసాద్ నరాలశెట్టి నరసయ్య చింతల అనిల్ కుమార్ దేవసేనారం వైర్మన్ బదిరెడ్డి రాంలాబు ఎంపీడీవో కే వి ఎస్‌ఎన్ ఎస్ మూర్తి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన నేతలు

రామంతాపూర్, డిసెంబర్ 9 (యుదార్థవాది): ఉప్పల్ నియోజకవర్గం కె.సి.ఆర్ నగర్ సబేరా కాలనీలో స్థానికులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి దృష్టికి తీసుకురాగా పర్యటించిన ఆయన వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు డైనేక్ పనులు ప్రారంభించారు. సబేరా కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక నేత జహంగీర్ తో కలిసి బి.ఆర్.ఎస్ సీనియర్ నేత గద్దం రవి కుమార్, బి.ఆర్.ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ ముస్తాక్, నరేష్ పర్యటించి పనులను పర్యవేక్షించారు. అదీగాక వెంటనే తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. హెచ్.ఎం.డి.ఏ పరిధిలో ఉన్న భూములను డి నోటిఫికేషన్స్ చేయించడానికి ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారని నాయకులు కొనియాడారు. ఇప్పటి నుండి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని వారు హామీ ఇచ్చారు. త్వరలో వాటర్ సమస్య, రోడ్ల సమస్య తీర్చాలని స్థానికులు కోరారు. ఇప్పుడ స్థానికుల మద్దతుతోనే ప్రతి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

బిఆర్ఎస్ నేతల సంబరాలు

'స్వీట్లు పంచిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

హబ్సిగూడ డిసెంబర్ 9 (యుదార్థవాది) తెలంగాణ రాష్ట్ర సమితి పేరు భారత రాష్ట్ర సమితిగా ఆమోదిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నుంచి పార్టీ అధినేత కేసీఆర్ గారికి అధికారికంగా లేఖ అందడంతో శుక్రవారం హబ్సిగూడలోని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నివాసం వద్ద నాయకులు కార్యకర్తలు పటాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. రానున్న రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో సంచనాలు సృష్టించబోతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి గందాధర శ్రీనివాస్ రెడ్డి టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి గద్దం రవికుమార్ గంక సుధాకర్ డివిజన్ అధ్యక్షులు పల్లె నరసింగారావు ఎండీ ముస్తాక్ ,వేముల సంతోష్ రెడ్డి, కందర్ప సోమిరెడ్డి, నంది కంటి శేఖ, మన్న సుధాకర్, జోన్న ప్రభాకర్ రెడ్డి, అనిత రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయల్టీ ధర తగ్గించాలని దీక్షకు సిద్ధమైన మాజీ ఎమ్మెల్యే

కొలిమిగుండ్ల డిసెంబర్ 9 (యుదార్థవాది) కొలిమిగుండ్ల మండలంలోని బందర్ పల్లె క్రాస్ రోడ్డులో ఉన్న మైనింగ్ చెక్పోస్ట్ వద్ద ఈనెల 12న రాయల్టీ ధర తగ్గించాలని కోరుతూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి గనుల యజమానులు, కార్మికుల కోసం ఒక్కరోజు దీక్ష చేపడుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి శుక్రవారం నాడు తెలిపారు. ఈనెల 11న ఉదయం 9 గంటలకు అంకిరెడ్డి పల్లె గ్రామంలోని దింతరాయపల్లి రోడ్డు వద్ద సభకు వచ్చే గనుల యజమానులకు కార్మికులకు అల్పాహార విందు ఏర్పాటు ఉంటుందని, అల్పాహారం అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి అంకిరెడ్డిపల్లి గ్రామం నుండి పాదయాత్రగా బయలుదేరి రాయల్టీ చెక్పోస్ట్ వద్దకు చేరుకొని రాయల్టీ ధరలను తగ్గించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి దీక్షలో కూర్చుంటారని, ఈ కార్యక్రమానికి కొలిమిగుండ్ల మండలంలోని మైనింగ్ యజమానులు, గని కార్మికుల పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి తెలిపారు.

సంగ్రామ యాత్రను... విజయవంతం చేయాలి : గణేష్

కోరుట్ల డిసెంబర్ 9 (యుదార్థవాది) జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామయాత్రను విజయవంతం చేయడం కోసం యువమలతో రాధాజు ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ పెండేం గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ నిరైనటువంటి ఉద్యోగాల కల్పన లేక నిరుద్యోగులు రాష్ట్రంలో అనేక రకమైన నటువంటి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని,నిరుద్యోగులు,యువకులు ప్రజా సంగ్రామ యాత్ర కి తరలి రావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం బండి సంజయ్ చేపట్టినటువంటి ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం చేయాలని అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జక్కుల ప్రవీణ్,కాసుల గంగాధర్ రంజిత్ రావు,యువ నేస్తాల సుధీర్,యువ ప్రతినిధి నవీన్,యువ శ్రీకాంత్ గుండేటి సాయికుమార్,దేశముఖ్ జీవన్ చిలువేరి భరత్,పాతర్ల బిట్టు,మిట్టపల్లి రవి,ఎగ్గరపు అభిషేక్,చెన్న బిశ్వేశ్ కుందారపు లక్ష్మీపతి,దీపక్ బన్స్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన నేతలు

రామంతాపూర్, డిసెంబర్ 9 (యుదార్థవాది): ఉప్పల్ నియోజకవర్గం కె.సి.ఆర్ నగర్ సబేరా కాలనీలో స్థానికులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి దృష్టికి తీసుకురాగా పర్యటించిన ఆయన వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు డైనేక్ పనులు ప్రారంభించారు. సబేరా కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక నేత జహంగీర్ తో కలిసి బి.ఆర్.ఎస్ సీనియర్ నేత గద్దం రవి కుమార్, బి.ఆర్.ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ ముస్తాక్, నరేష్ పర్యటించి పనులను పర్యవేక్షించారు. అదీగాక వెంటనే తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. హెచ్.ఎం.డి.ఏ పరిధిలో ఉన్న భూములను డి నోటిఫికేషన్స్ చేయించడానికి ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారని నాయకులు కొనియాడారు. ఇప్పటి నుండి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని వారు హామీ ఇచ్చారు. త్వరలో వాటర్ సమస్య, రోడ్ల సమస్య తీర్చాలని స్థానికులు కోరారు. ఇప్పుడ స్థానికుల మద్దతుతోనే ప్రతి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

బిఆర్ఎస్ నేతల సంబరాలు

'స్వీట్లు పంచిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

హబ్సిగూడ డిసెంబర్ 9 (యుదార్థవాది) తెలంగాణ రాష్ట్ర సమితి పేరు భారత రాష్ట్ర సమితిగా ఆమోదిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నుంచి పార్టీ అధినేత కేసీఆర్ గారికి అధికారికంగా లేఖ అందడంతో శుక్రవారం హబ్సిగూడలోని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నివాసం వద్ద నాయకులు కార్యకర్తలు పటాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. రానున్న రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో సంచనాలు సృష్టించబోతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి గందాధర శ్రీనివాస్ రెడ్డి టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి గద్దం రవికుమార్ గంక సుధాకర్ డివిజన్ అధ్యక్షులు పల్లె నరసింగారావు ఎండీ ముస్తాక్ ,వేముల సంతోష్ రెడ్డి, కందర్ప సోమిరెడ్డి, నంది కంటి శేఖ, మన్న సుధాకర్, జోన్న ప్రభాకర్ రెడ్డి, అనిత రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయల్టీ ధర తగ్గించాలని దీక్షకు సిద్ధమైన మాజీ ఎమ్మెల్యే

కొలిమిగుండ్ల డిసెంబర్ 9 (యుదార్థవాది) కొలిమిగుండ్ల మండలంలోని బందర్ పల్లె క్రాస్ రోడ్డులో ఉన్న మైనింగ్ చెక్పోస్ట్ వద్ద ఈనెల 12న రాయల్టీ ధర తగ్గించాలని కోరుతూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి గనుల యజమానులు, కార్మికుల కోసం ఒక్కరోజు దీక్ష చేపడుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి శుక్రవారం నాడు తెలిపారు. ఈనెల 11న ఉదయం 9 గంటలకు అంకిరెడ్డి పల్లె గ్రామంలోని దింతరాయపల్లి రోడ్డు వద్ద సభకు వచ్చే గనుల యజమానులకు కార్మికులకు అల్పాహార విందు ఏర్పాటు ఉంటుందని, అల్పాహారం అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి అంకిరెడ్డిపల్లి గ్రామం నుండి పాదయాత్రగా బయలుదేరి రాయల్టీ చెక్పోస్ట్ వద్దకు చేరుకొని రాయల్టీ ధరలను తగ్గించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి దీక్షలో కూర్చుంటారని, ఈ కార్యక్రమానికి కొలిమిగుండ్ల మండలంలోని మైనింగ్ యజమానులు, గని కార్మికుల పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి తెలిపారు.

సంగ్రామ యాత్రను... విజయవంతం చేయాలి : గణేష్

కోరుట్ల డిసెంబర్ 9 (యుదార్థవాది) జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామయాత్రను విజయవంతం చేయడం కోసం యువమలతో రాధాజు ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ పెండేం గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ నిరైనటువంటి ఉద్యోగాల కల్పన లేక నిరుద్యోగులు రాష్ట్రంలో అనేక రకమైన నటువంటి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని,నిరుద్యోగులు,యువకులు ప్రజా సంగ్రామ యాత్ర కి తరలి రావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం బండి సంజయ్ చేపట్టినటువంటి ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం చేయాలని అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జక్కుల ప్రవీణ్,కాసుల గంగాధర్ రంజిత్ రావు,యువ నేస్తాల సుధీర్,యువ ప్రతినిధి నవీన్,యువ శ్రీకాంత్ గుండేటి సాయికుమార్,దేశముఖ్ జీవన్ చిలువేరి భరత్,పాతర్ల బిట్టు,మిట్టపల్లి రవి,ఎగ్గరపు అభిషేక్,చెన్న బిశ్వేశ్ కుందారపు లక్ష్మీపతి,దీపక్ బన్స్ పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

హైదరాబాద్ డిసెంబర్ 9 (యుదార్థవాది) బోయిన్ పల్లిలో గల గాంధీ బయోలజీ సెంటర్ లో సోనియా గాంధీ మేడమ్ శుభాకాంక్షలు తెలుపుతూ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ఆర్ ఎల్ ఆర్ టీం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రక్తదాన ఒకరి ప్రాణదానం అవుతుందని రాగిడి లక్ష్మారెడ్డి కొనియాడారు. అలాగే ఉప్పల్ దళిత విభాగం వైస్ చైర్మన్ హెచ్ఆర్ మోహన్ ఉప్పల్ దళిత విభాగం వైస్ చైర్మన్ గా హెచ్ బి కాలనీకి చెందిన నిర్మల నా నియమించడం జరిగింది. నియామక పత్రాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్ర కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి మినోర్ ముదిరాజ్, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యాదగిరి, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడల మల్లికార్జున గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గజేష్ నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్ ఎయిమ్స్ చైర్మన్ షఫీర్ అలీ ఉప్పల్ ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ఆర్ మోహన్, ఉప్పల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నరేష్, భాను గౌడ్ ఎండి రిజ్వాన్ చందు యాదవ్, చర్ల కాలనీ రాజు, కరివె మల్లికార్జున్, శ్రావణ్ శ్రీకాంత్ నాయక్ గొల్లూరి ప్రభాకర్ రాకేష్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ యాకయ్యకు ఘన నివాళి

ఇల్లందు డిసెంబర్ 9(యుదార్థవాది) సిపిఐం పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, ఇల్లంది మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ దేవులపల్లి యాకయ్య గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. అయన భౌతి కాయాన్ని సిపిఐం రాష్ట్ర, జిల్లా మండల నాయకత్వం సిపిఐ, న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, ప్రజాసంఘా టిఆర్ఎస్, టిడిపి పార్టీలతో పాటు సామాజిక, ప్రజా సంఘాల నాయకులు సందర్శించి సంతాప తెలియ జేయడం జరిగింది.అనంతరం జరిగిన సంతాప సభను ఉద్దేశించి సిపిఐం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టు ఎలా ఉండాలో యాకయ్యను చూసి నేర్చుకోవచ్చని అన్నారు.పార్టీ ఎదుగుదల కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు.ఇల్లందు నియోజకవర్గంలో,జిల్లాలో పార్టీ అవసర నిమిత్తం ఎక్కడికి పంపిన వెళ్ళి ఆయనకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించారని అన్నారు.పార్టీ విస్తరణలో,పార్టీ నిర్మాణంలో చివరి శ్వాస వరకు కృషి చేశారని అన్నారు.ఇల్లందు మున్సిపాలిటీలో మూడు పర్యాయాలు వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి గెలిచారు,కష్ట కాలంలో పార్టీని అంటిపెట్టుకొని ఎన్ని అవరోధాలు వచ్చినా ధైర్యంగా పార్టీ పిలుపునిని అమలు చేయడంలో కీలకపాత్ర పోషించాడు అని అన్నారు. ఈ సంతాప సభలో సిపిఐం కేంద్ర,రాష్ట్రజిల్లా నాయకులు బి వెంకట్, పోతినేని సుదర్శన్,వాలదుగు భాస్కర్,పి రాజారావు,కాసిని ఐలయ్య,అన్నవరపు కనకయ్య,మచ్చ వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి,పి సోమయ్య, సాదుల శ్రీనివాస్ మండల కార్యదర్శి అబ్దుల్ నబీ, ప్రజాపథా నాయకులు గుమ్మడి నర్సయ్య,చంద్ర అరుణ,సిఐటి రాష్ట్ర నాయకులు కే సారయ్య,న్యూ డెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు,కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్,దొడ్ల దానియల్,దాక్టర్.జి.రవి, టిడిపి నాయకులు ముద్రగద వంశీ,టివిఎన్ఎస్ఎఫ్ నాయకులు రమేష్ బాబు,టీటీజేఎస్ నాయకులు ఎస్.రంగనాథ్,యూకూబ్ పాషలి ఇతర రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు,స్థానిక వార్డ్ కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

దురలవాట్లకు దూరంగా ఉండాలి

జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినీ అభ్యాస ప్రోత్సాహం

హన్మకొండ డిసెంబర్ 9 (యుదార్థవాది) చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించి కోవాలని, నియోజకవర్గంలోని క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పవన్ రెడ్డి కానుగు ఉద్ఘాటించారు.పవన్ రెడ్డి కానుగు ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన పట్టణంలోని దాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్లోర్ బ్యాస్కెట్ బాల్ కోర్టులో జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో అత్యధిక శాతం విద్యను అభ్యసించేది పేద విద్యార్థులేనని,కార్పొరేట్ విద్యాసంస్థల పోటీగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయస్థాయి పోటీలకు పవన్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపికావడం చాలా అనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో శకేశ్ పాల్గొనబోయే జాతీయ అంతర్జాతీయ పోటీలకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా శకేశకు 30 వేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహం అందజేశారు.యువత మత్తు పదార్థాలకు అమడ దూరంలో ఉండాలి,డ్రగ్స్ కు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.డిగ్రీ కళాశాలలో రోజువారీజూకీ అభ్యున్నత్య సంఖ్య పెరుగుతుందని, అతి త్వరలో అదనపు గదుల నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకేశ్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అల్లం రెడ్డి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

రామంతాపూర్ డిసెంబర్ 9 (యుదార్థవాది): తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియ జన్మదిన వేడుకలు రామంతాపూర్ లో ఘనంగా జరిగాయి.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేతలు టీపీసీసీ ప్రతినిధి శౌకత్ పసుల ప్రభాకర్ రెడ్డి కంది ఆగిరెడ్డి తదితరులతో కలిసి పలు కార్యక్రమాలను నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. సోనియ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మిఠాయిలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో శామ్ సుందర్ మూరళి ముదిరాజ్ ఉపేందర్ రెడ్డి దేవి రెడ్డి బాలయ్య బాబు రామకృష్ణ నల్ల ప్రభాకర్ రెడ్డి సందీప్ ధాన్వర్ ,దర్శేందర్ పాల్గొనగా నాచారం యూత్ అధ్యక్షుడు శివ మెమరికొండ సుసీల్ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషోర్ కోటేష్ అనిల్,బాబి రెడ్డి ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే

బనగానపల్లె డిసెంబర్ 9 (యుదార్థవాది) బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో మూడు నూతన ఆర్టీసీ బస్సులను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కొండా ఉమి ప్రారంభించారు. బనగానపల్లె నుండి శ్రీశైలం కి ప్రత్యేకంగా ఒక ఎక్స్ ప్రెస్ బస్సును త్వరలోనే ఏర్పాటు చేపిస్తామని, అలాగే జోలపురం గ్రామానికి విద్యార్థుల కోసం బస్సులు ఏర్పాటు చేస్తామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే ఆర్టీసీ లాభదాయకంగా చేకూరుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రవికిషోర్, నాగ మద్దిలేటి, ఎంపిటిసి శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

జాన్ పహాడ్ పాఠశాలను సందర్శించిన డిఈఓ

పాలకీడు డిసెంబర్ 9 (యుదార్థవాది) సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను మన ఊరు మనబడి పనుల పరిశీలనా నిమిత్తం బిర్రేసు డీఈవో ఆశోక్. ఈ కార్యక్రమంలో భాగంగా తరగతి గదులను, మధ్యాహ్నం భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి కొత్త తండా పాఠక పీడు బొత్తా పాలెం కల్లబ్ తండా పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ జాన్ పాడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ శ్రీకాంత్రెడ్డి. ఎంపీపీ ఎస్ జాన్ పహాడ్ ప్రధానోపాధ్యాయుడు కిరణ్ కుమార్ ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్ పి వెంకటేశ్వర్లు ప్రభాకర్ శ్రీనాథ్, ఏ యాకన్న ,బికోజి రెహమతున్నిస తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.బోయినపల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ సమక్షంలో జరిగిన రక్తదాన శిబిరంలో ఉప్పల్ నియోజకవర్గం ఏ .బ్లాక్ అధ్యక్షుడు పరమేశ్వర్ రెడ్డి సైతం రక్తదానం చేశారు.

- యుదార్థవాది

కుకునూరు పల్లి, డిసెంబర్ 9 (యదార్థవాది) : దేశ రాజకీయాలను ప్రభావితం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పాలనను దేశంలో అందించే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి యావత్ దేశానికే ఆదర్శంగా సేవలందిస్తున్నముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ ఏర్పాటు చేయడం శుభసూచకమని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు.శుక్రవారం కుకునూరు పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితిని, భారత్ రాష్ట్ర సమితిగా ఎన్నికల సంఘం నుండి అధికార పత్రం పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలంగాణలో జరుగుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అమలు చేయడం కోసం భారత్ రాష్ట్ర సమితి కెసిఆర్ నాయకత్వంలో ముందుకెళ్లబోతోందని, బిజెపి కాంగ్రెస్ భారతదేశానికి చేసింది ఏమీ లేదన్నారు. జాతీయ పార్టీలుగా చెప్పుకుంటున్న బిజెపి కాంగ్రెస్ పార్టీలకు దీటుగా అన్ని రాష్ట్రాలలో పోటీ చేసి విజయకేతనం ఎగురవేయడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ శివ అయిలం యాదవ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోల రవీందర్ రాజలింగం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా పూజా సామాగ్రి పంపిణీ

తూప్రాన్, డిసెంబర్ 9 (యదార్థవాది) : విశాల హృదయంతో దాతృత్వ మనస్సుతో తనకు సంబంధించిన కిరాణా కొట్టు నుండి నిత్యం పూజలు అందుకుంటున్న కొంతాన్పల్లి గ్రామ శివారులో గల శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి భక్తితో ప్రతినిత్యం పూజా నిర్వహించే సామాగ్రిని దేవత వెంకటేష్ తండ్రి జగదయ్య తూప్రాన్ కిరాణా వర్తక వ్యాపారస్తుడు దేవుడికి ఉచితంగా గత నాలుగు సంవత్సరాల నుండి పూజా సమాగ్రిని ప్రధానం చేస్తున్నాడని పలువురు నిపుణులు ఆయనను ప్రశంసిస్తు తనకు ఆ వెంకటేశ్వర స్వామి ఎల్లవేళలా తోడు నీడ ఆశీర్వాదాలు మెండుగా ఇవ్వాలని పలువురు భక్తులు ఆయనను ప్రశంసించారు.

కాపర్ వైరు చోరీ

నరసింహుల పేట, డిసెంబర్ 9 (యదార్థవాది) : మండలంలోని గొపతండ వద్ద ట్రాన్స్పార్మర్‌లో ఉండే కాపర్ వైరును దొంగిలించారని విద్యుత్ అధికారులు తెలిపారు. ఎవరైనా అనుమానితులు కనిపించినచో దగ్గర్లో ఉన్న విద్యుత్ సిబ్బందికి గాని పోలీస్ శాఖకు గాని సమాచారం అందించగలరని విద్యుత్ శాఖ ఏ.ఈ పాండు తెలిపారు.

వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

వర్ధన్నపేట ఏసిపి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో తనిఖీలు

పాలకుర్తి, డిసెంబర్ 9 (యదార్థవాది) : జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం పలు వాహనాల తనిఖీలు నిర్వహించారు, వరంగల్ ఎస్పీ రంగనాథ్ ఆదేశాలతో వర్ధన్నపేట ఏసీపి, శ్రీనివాస్ రావు, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో పలు వాహనాలను తనిఖీ చేశారు, పెండింగ్ లో ఉన్న పలు ద్విచక్ర వాహనాలు ఫోర్ వీలర్ వాహనాల పెండింగ్ చలాన్‌లు చెల్లించాలని, ప్రతి వాహన దారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహన పత్రాలు లేకుండా రోడ్ల మీదికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే సీజ్ చేసి స్వాధీనం చేసుకుంటామని తెలిపారు,ఈ తనిఖీ కార్యక్రమంలో. ఎస్ఐ-2 యాకూబ్ పాషా, కానిస్టేబుల్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

అత్యాధునిక పర్షినంతో...

కమాండ్ కంట్రోల్ సెంటర్

తిరుపతి మున్సిపల్ కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి, డిసెంబర్ 9 (యదార్థవాది) : అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని స్మార్ట్ సిటీ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుపై నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నగరంలోని ప్రధాన వీధులు, కూడళ్లను సీసీ కెమెరాలకు అనుసంధానం చేస్తారన్నారు. తద్వారా నగరంలో భద్రత మరింత పెరుగు తుందన్నారు. నగరంలో ఏ మూల ఏమి జరిగినా క్షణాల్లో తెలిసే విధంగా సెంటర్ పనిచేస్తుందన్నారు. అలాగే వాహనాల రాకపోకల నియంత్రణ, నగరంలో పొల్యూషన్ నియంత్రణ, యూజర్ చార్జీల వసూళ్లు, అపరాధ రుసుము విధింపు వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సూపరిం టెండెంట్ ఇంజినీర్ మోహన్, ఈ. ఈ. చంద్రశేఖర్, ఏ ఈ కామ్ ప్రతినిధి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

తెలిపారు. తన్నీరు హరీష్ రావు గతంలో భూనిర్వాసితులకు ఇచ్చిన హామీ మేరకు ఏ ఒకరికి అన్యాయం జరగకుండా భూనిర్వాసితులందరికీ న్యాయం జరిగేలా జిల్లా అధికార యంత్రాంగం ద్వారా చెక్కులను సిద్ధం చేసి పంపిణీ చేస్తున్నామని, మొదటి రోజైన శుక్రవారం 15 మంది భూనిర్వాసితులు చెక్కులను తీసుకున్నారని, చెక్కులను తీసుకొనని బాధితులు సోమవారం హుస్నాబాద్ ఆర్డిఓ కార్యాలయానికి వచ్చి చెక్కులను తీసుకుని ప్రభుత్వానికి సహకరించి హుస్నాబాద్ ప్రాంత రైతులకు గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా లబ్దిచేకూర్చేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ భూనిర్వాసితులను కోరారు.

ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

నరసింహుల పేట, డిసెంబర్ 9 (యదార్థవాది) : తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్,పార్టీ శ్రేణులు ఘనంగా మండల కేంద్రంలో చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినూకల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సోనియాగాంధీ రుణం తీర్చుకోలేనిదని మళ్లీ వారి నాయకత్వంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారన్నారు శుక్రవారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి మిఠాయిలు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రమేష్ ,గుండాల బిక్షం, యాదగిరి, శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు వెంకన్న గౌడ్, ఎస్ టి సెల్ అధ్యక్షులు దసురునాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ, ఉప్పలయ్య మల్లయ్య మహబూబ్ ఖాన్, మధు, శ్రీనివాసరావు, రమేష్, రామకృష్ణ, గ్రామ యూత్ అధ్యక్షులు యాదన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు, బొల్లం సోమేశ్వరరావు,బాబు యాకయ్య, వెంకన్న, కిరణ్, అనిల్ యాదవ్ యాకన్న, నరేష్ లింగన్న ఉపేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పట్ల మానవత్వంతో మెలగాలి

ఎంపీపీ శివాజీ చౌహన్

గార్ల, డిసెంబర్ 9 (యదార్థవాది) : దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ మానవత్వంతో మెలగాలని ఎంపీపీ శివాజీ చౌహన్ పేర్కొన్నారు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దివ్యాంగు పిల్లలకు ఎంపీపీ శివాజీ చౌహన్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం మండల విద్యాధికారి కార్యాలయంలో దివ్యాంగులకు ఉచితంగా అందించే ఫిజియోథెరపీ సేవలను ఫిజియోథెరపీ అవసరమైన దివ్యాంగు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల్లో ధైర్యాన్ని నింపడానికి ప్రతి ఒక్కరుకృషి చేయాలన్నారు. వారిని చైతన్యవంతులను చేయడానికి ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 3న దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుందన్నారు. ఎంఈఓ పూల్ చంద్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరం గల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా అందించే ప్రతి సౌకర్యాన్ని పొందాలని ఫిజియోథెరపీ అవసరమున్న పిల్లలకు ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉంటుందన్నారు. దివ్యాంగుల పిల్లలకు పాఠశాలలకు వెళ్లి రావడానికి రవాణా భత్యం ఈ ఏ సహాయకుల భత్యం కల్పించారని, అవసరమైన దివ్యాంగులకు ట్రై సైకిళ్లు వీల్ చైర్లు వినికిడి యంత్రాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గార్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తాసిల్దార్ రాము, ఎంపీడీవో రవీందర్, సహిత విద్య మండల ప్రత్యేక ఉపాధ్యాయులు కే. సంధ్యారాణి, పవన్, సి ఆర్ పి లు ఉపేందర్,రజిత, వెంకటలక్ష్మి,దివ్యంగా పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి కమిటీల నియామకం

దేవరుప్పుల, డిసెంబర్ 9 (యదార్థవాది) : దేవరుప్పుల మండల సీతారాంపురం గ్రామంలో రాష్ట్ర పంచాయ తీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు బస్వ వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా గ్రామ ఇంచార్జ్ పాల్గొని బూత్ స్థాయి కమిటీలను వేసి ఇంచార్జ్ లను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవల్ ఇన్చార్జిలు పార్టీకి సంబంధించిన ప్రతి సమాచారాన్ని బూత్ సభ్యులకు చేరవేయాలని ప్రతీ కార్యక్రమంలో కార్యకర్తలను భాగస్వాములుగా చేసే బాధ్యత బూత్ ఇంచార్జ్ లపై ఉందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్తకు చేరేలా కృషి చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం గ్రామ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్ ఉప సర్పంచ్ యాకూబ్ పాషా వార్డ్ సభ్యులు బాషిపాక కొండయ్య కూరాకుల కుమార్ గ్రామ పార్టీ కార్యదర్శి అవుల వీరన్న మండల నాయకులు రుద్రరాజు వీరాచారి ఫైండ్ల రవి మండల యూత్ ఉపాధ్యక్షులు యాకుబ్ పాషా గుడిగుంట్ల మల్లయ్య సొసైటీ మాజీ డైరెక్టర్ ఎలకొండ ఆంజనేయులు పెండెం విజయ్ కుమార్ మారోజు బ్రహ్మచారి బందారి యాదయ్య జంగురాజు వరికల శివాజీ బస్వ సోమయ్య బస్వ యాకన్న తలుపునూరి గోవర్ధన్ గుంటి యాదయ్య గుంటి మహేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకురాలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళమిచ్చిన..

ప్రమీలా రెడ్డికి ఘన సన్మానం

గార్ల, డిసెంబర్ 9 (యదార్థవాది) : గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున విరాళం అందజేసి తమ ఔదార్యగుణాన్ని చాటుకున్న పులి ప్రమీలా రెడ్డి శుక్రవారం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు దేవస్థానం కమిటీ సభ్యులు మల్లం పరీక్షన్ నరేందర్ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణం అనంతరం అమ్మపాలెం గ్రామంలో విడిది ఇంటిలో ఉండేందుకు స్వామి వారికి సరైన భవనం లేదని ప్రతి సంవత్సరం మల్లం వంశస్థులమైన తమ నివాసంలోనే విడిది ఏర్పరుస్తున్నామని రాను రాను గ్రామపంచాయతీ కార్యాలయంలో విడిది ఏర్పరుస్తున్నామని ఇటీవల కాలంలో ఉదార స్వభావం స్వామివారి పట్ల భక్తి ప్రపత్తులు కలిగిన తాళ్లూరి వెంకటయ్య స్వామి వారి విడిది గుడి కోసం మూడు కుంటల భూమిని దానం చేశారని వివరించి ఆమెను సాదరంగా అమ్మపాలెం గ్రామానికి ఆహ్వానించారు తొలుత గ్రామంలోని శివాలయం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు విడిది గుడి నిర్మించేందుకు స్వామివారికి కేటాయించిన మూడు కుంటల భూమిని పరిశీలించారు స్వామి వారి విడిది గుడి కోసం తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆమె పేర్కొన్నారు అనంతరం పులి ప్రమీలా రెడ్డిని అమ్మపాలెం గ్రామ వాసులు పెద్దలు శాలువాతో పూలమాలలతో సత్కరించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీ వేట వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మల్లం పరీక్షన్ నరేందర్ మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చుతూ కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలు భూపాల్ పట్టణంలో వంటి మీసం తోటలో లభ్యమయ్యాయని అక్కడి నుంచి దోర్నకల్ మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన మా మల్లం వంశస్థులైన మల్లం గోవయ్య నరసయ్యలు గార్లకు తరలించి అక్కడ ప్రతిష్ఠించారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లం పరీక్షన్ నరేందర్ పద్మ దరం సోత్ శంకర్ హంకతి హనుమయ్య సొల్లేటి కృష్ణమూర్తి నాగాండ్ల రామయ్య వేగినాటి కోటయ్య బోడ పట్ల బిక్షపతి వెంకట్ రెడ్డి అర్చకులు హరి హేతు ప్రసాద్ శ్రీనివాసరావు ఉప్పనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేవుడు అందరివాడని అయన సన్మార్గం ప్రతి ఒక్కరు నడవాలని మల్లన్న గుట్ట బసవ లింగ అవధుత్ మహారాజ్, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జెదాత్ పూర్ ఆశ్రమ పిఠాదీపతి మచ్చేందర్ మహారాజ్ భక్తులకు సూచించారు.మండల పరిధిలోని రాసోల్ గ్రామంలో కురుమల ఆరాధ్య దైవం శ్రీ బీరప్ప,మలింగ్ రాయ విగ్రహ ప్రతిష్ఠపనలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు చెప్పారు.పెద్ద సంఖ్యలో కురుమ పెద్దలు పాల్గొన్నారు.

-కంగ్టి, డిసెంబర్ 9 (యదార్థవాది)

సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

దోర్నకల్, డిసెంబర్ 9 (యదార్థవాది) : తెలంగాణ ఆత్మగౌరవం కాపాడి నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ 72వ పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్ ఆదేశాలతో ఘనంగా మండల కాంగ్రెస నాయకులు డిఎస్ జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు , శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో సోనియా గాంధీ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా డిఎస్ జగదీష్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన మహనీయురాలు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర రాష్ట్రంలో అధికారంలో ఉండగా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిందని, వచ్చే శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో సోనియా గాంధీ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తామని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తారాచంద్, ఎల్లావుల హరికృష్ణ, ప్రదీప్, ఇస్లావత్ అనిల్, బానోతు శ్రీను, మాజీ ఎంపీటీసీ బానోత్ శంకర్, బానోతు దేవ సింగ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వన్ సిటిజన్ వన్ ప్లాంట్

కిషన్ పరివార్ ఆధ్వర్యంలో మొక్కలు పెంపకం

వ్యవస్థాపక అధ్యక్షుడు అచ్యుతరావు

దోర్నకల్, డిసెంబర్ 9 (యదార్థవాది) : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి దేశ సంరక్షణ కాపాడాలని వ్యవస్థాపక అధ్యక్షుడు అచ్యుత రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మలైకుంట తండా గ్రామంలో కిసాన్ పరివార్ అను స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వన్ సిటిజన్ వన్ ప్లాంట్ అనే మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం కిసాన్ పరివార్ ఎండి భూపాల్ నాయక్ ఆదేశానుసారం ప్రతి ఇంటికి ఒక మొక్క పెంచడం ద్వారా రానున్న రోజుల్లో గ్లోబల్ వార్మింగ్ తగ్గిస్తూ పర్యావరణ పర్యావరణాన్ని రక్షించుకోవాలని సంకల్పంతో దోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులోగ్రామ గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో ఇస్తా సొసైటీ వ్యవస్థాపకా అధ్యక్షలు అచ్యుతరావు, అనూష ,శ్రీనివాస్ గ్రీన్ ఆర్మీ లు పాల్గొన్నారు.

పినపాకలో..

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

పినపాక, డిసెంబర్ 9 (యదార్థవాది) : పినపాక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు,తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి ఆత్మ బలిదానాలను ఆపేందుకు ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీకి సష్టం కలుగుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత,తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని అన్నారు.. ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు సోనియా గాంధీకి అవకాశం వచ్చిన దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తృణప్రాయంగా భావించాలని చెప్పారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాము అని అన్నారు..అదేవిధంగా సోనియా గాంధీ ఆధ్వర్యంలో, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, యువనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో, అటు దేశంలో, ఇక్కడ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి రాంబాబు పొనుగోటి చందర్ రావు, చందా వరప్రసాద్ యాలం బుజ్జిబాబు పోలేబోయిన శ్రీ వాణి గంగిరెడ్డి వెంకటరెడ్డి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం

సర్పంచ్ మహిపాల్ రెడ్డి

మనోహరాబాద్, డిసెంబర్ 9 (యదార్థవాది) : మనోహరాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కెసిఆర్ సేవా దళం జనరల్ సెక్రెటరీ మనోహరాబాద్ గ్రామ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిల్లా స్థాయి ఆన్లైన్ రంగోత్సవ్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ముంబై వారి కలరింగ్, టాటూస్ మేకింగ్, కార్టూన్ మేకింగ్, గ్రీటింగ్ కార్డు మేకింగ్, చేతిరాత, స్కెచ్చింగ్ పోటీలకు 65 మంది పిల్లలు పాల్గొన్నారు. ఇందులో 15 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచి జాతీయ స్థాయికి చేరుకున్నారు. వారికి శుక్రవారం సర్పంచ్ మహిపాల్ రెడ్డి చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటస్వామి గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షులు జావేద్ పాషా, వార్డు సభ్యులు బిక్షపతి, తెరాస నాయకులు ఉమర్, అనిల్, అజర్, సమీర్, ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యంలో అక్రమాలు. డీలర్ల దోపిడీ అధికారులకు పట్టవా

రుద్రూర్, డిసెంబర్ 09(యదార్థవాది) : రేషన్ వినియోగ దారులకు సన్నబియ్యం ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఆరునెలలుగా నూకలు కలిపిన దొడ్డు బియ్యం ఎందుకు ఇస్తున్నారని ఏ.ఐ.యూ.డబ్ల్యూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడాలి సురేష్ డిమాండ్ చేశారు. రేషన్ వినియోగ దారులకు ఇవ్వాల్సిన సన్నబియ్యం ఎటుపోతున్నాయని కొడాలి సురేష్ ప్రశ్నించారు. రేషన్ డీలర్లు తూకంలో సంచి బరువుని కలిపి తూకం వేస్తున్నారని అలా వేయడంతో లబ్ధిదారుల కార్డుకు కిలో తక్కువ పొందుతున్నారని ఆయన మండిపడ్డారు. పేదవాడికి కడుపు నింపే బియ్యంలోను దోపిడీని ఇంతక్కన్న దౌర్భాగ్యం ఏముందని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతి పథకం అవినీతి అక్రమాలతో నిండిపోయిందని అన్నారు. అక్రమాలు అధికారుల అండదండలతో జరుగుతున్నాయా అని మండిపడ్డారు.ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారని కొడాలి సురేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల సమస్యలపై ఎమ్మార్వో కి మెమోరండం

కిసాన్ మోర్చా నాయకులు

బాల్కొండ, డిసెంబర్ 9 (యదార్థవాది) : మండలంలో భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై ఎమ్మార్వో కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతల శ్రీనివాస్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడారు. రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలని అలాగే రైతులకు ఉచిత ఎరువులు పంపిణీ చేయాలని మరియు పసల్ బీమా యోజన తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అమలు చేయాలని ఎమ్మార్వో గారికి భారతీయ కిసాన్ మోర్చా బాల్కొండ మండల అధ్యక్షుడు ఆరేపల్లి సర్పయ్య ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నిజామాబాద్ భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య మండల అధ్యక్షులు ఆరేపల్లి సర్పయ్య బిజెపి మండల అధ్యక్షులు అంబటి సవీన్ జనరల్ సెక్రటరీ సక్కల గణేష్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సక్కల శ్రీనివాస్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కల శ్రీకాంత్ సెక్రటరీ రామన్ శివ ఐటీ సెల్ కన్వీనర్ ఒత్తింటి రమేష్ యాదవ్ ఓ.బి.సి మండల అధ్యక్షులు కళ్లెం సుధాకర్ మరియు కడ్తాల్ రాజేశ్వర్ తోట మహేష్ అభిప్రా అశోక్ పవన్ భూమేష్ టేకులపల్లి గంగాధర్ అనికేష్ పవన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

రుద్రూర్, డిసెంబర్ 9 (యదార్థవాది) : రుద్రూర్ మండల కేంద్రంలోని అక్బర్ నగర్ గ్రామంలో 25లక్షల విలువగల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గ తెరాస పార్టీ ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డికి మా గ్రామం తరపున పాదాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్, జెడ్పిటిసి నారోజి గంగారాం, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, తెరాస పార్టీ మండల అధ్యక్షుడు ప్రతి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ తిగుళ్ల గంగామణి వరప్రసాద్, మాజీ సొసైటీ చైర్మన్ పత్తి రాము, తెరాస పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట్ల గంగారాం, హౌసింగ్ ఏఈ నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల వివక్షపై బర్ల ధ్వజం..

రాజానగరం నియోజకవర్గం కు ప్రాధాన్యం ఇవ్వాలి

కోరుకొండ, డిసెంబర్ 9 (యదార్థవాది) : రాజనగరం నియోజకవర్గం కోరుకొండ మండలం కోరుకొండ గ్రామానికి అతి దగ్గరలో ఇళ్ల స్థలాలు ఇవ్వటానికి రైతుల వద్ద నుండి ప్రభుత్వం సేకరించిన 585 ఎకరాల భూమిని స్థానికులకు కేవలం 900 కుటుంబాలకు మాత్రమే ఇళ్లపట్టాలు ఇస్తామని,మిగిలిన 26 వేల ఒక వంద ఇళ్ల పట్టాలు రాజమండ్రి అర్బన్ రూరల్ ప్రాంతాలకు ఇస్తామని పేపర్ ద్వారా(నిఘ కాదు) ప్రకటించడం దారుణం అని తెలుగుదేశం పార్టీ బీసి నేత బర్లబాబు రావు అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇళ్ల పట్టాల కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు దానిలో కోరుకొండ మండలం ప్రజలు ఎంతమంది ఇళ్ల పట్టాలకు దరఖాస్తు చేశారు ఇప్పటికి వరకు ఇక్కడ ప్రజలకు ఎన్ని ఇళ్ల స్థలాలు కేటాయించారు తెలియజేయవలసిన బాధ్యత అధికారులకు, రాజకీయ నాయకులకు స్థానిక శాసనసభ్యులకు ఉందని గుర్తు చేశారు. కోరుకొండ మండలానికి సంబంధించి మేజర్ పంచాయతీగా ఉన్న శ్రీరంగపట్నం గ్రామస్తులు ఈరోజుకి ఒకే గదిలో మూడు కుటుంబాలు కావురం ఉంటూ ఇప్పటివరకు ఇల్లు స్థలాలు మాకు ఎవరికీ ఇవ్వలేదని వారు ఆరోపిస్తూ ఉన్నారు. ఇలాంటి సందర్భంలో సొంత నియోజకవర్గ ప్రజలకు ఇళ్ల స్థలాలు పూర్తిగా ఇవ్వకుండా స్థానికంగా సేకరించిన భూమిని రాజమండ్రి అర్బన్, రూరల్ ప్రాంతాల ప్రజలకు ఇస్తానంటం స్థానిక ప్రజలను మోసం చేయడం కాదా అన్నదానికి జక్కంపూడి సమాధానం చెప్పాలన్నారు. తక్షణం రాజానగరం నియోజకవర్గంలో ప్రజలకు ఎన్ని ఇళ్ల స్థలాలు కేటాయించారు, ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు అన్న విషయాన్ని ప్రజలకు తక్షణం తెలియచేయాలని అలా తెలియజేయని పక్షంలో కోరుకొండ మండలంలోని ఇళ్ల పట్టాలు పొందలేని వారందరినీ సమీకరించి ఈ నెల 18 ఆదివారం కోరుకొండ బస్ స్టాండ్ సెంటర్లో అల్లూరి సీతారామరాజు బొమ్మ వద్ద ధర్నా చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

సుబ్బలక్ష్మి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

కోరుకొండ, డిసెంబర్ 9 (యదార్థవాది) కోరుకొండ మండలం గాదాల-3అంగన్వాడి కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్న ఓ .సుబ్బలక్ష్మి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరుకొండ ప్రాజెక్టు పరిధిలోని గోకవరం, కోరుకొండ, సీతానగరం, సెక్టార్‌కు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక కోరుకొండ సిడిపిఓ ఆఫీసు వద్ద శుక్రవారం వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నిరసన తెలియజేశారు.సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి ఫుడ్ కమిషన్ వస్తున్నారని మెసేజ్‌లు, పోస్ట్‌లు, ఫోన్లు ద్వారా ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తలకు తెలియపరుచుతున్నారని అలాగే నిన్న గురువారం డ్యూటీలో ఉండగానే సుబ్బలక్ష్మి ఒక్కసారిగా 12:30నిమిషాలకు హఠాత్తుగా అంగన్వాడీ కేంద్రంలో కుప్ప కూలిపోయింది అని తెలిపారు. హాస్పిటల్ కి తీసుకు వెళ్తున్న అప్పటికే చనిపోయిందని అన్నారు. ప్రాజెక్ట్ అధికారులు, సిబ్బంది, అధిక ఒత్తిడి, యాప్ ల రూపంలో క్షణం తీరిక లేకుండా చేయడంతో పనిచేస్తున్న వర్కర్ లు అనారోగ్యానికి గురవుతున్నారని పని ఒత్తిడితో బిపి, షుగర్ లెవెల్స్ అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అధికారులు మరియు సిబ్బందిపై పర్యవేక్షణ లేదని అందుచేతనే ఆడింది ఆట పాడింది పాటగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది వేధింపులు, అధికారుల వేధింపులు, అధిక మయ్యాయని, తనిఖీల పేరుతో అంగన్వాడి పై వేధింపులు ఆపాలని, సుబ్బలక్ష్మి మృతికి అధికారులు బాధ్యత వహించాలని, సుబ్బలక్ష్మి మృతికి కారణమైన వారిపై ఎంక్వయిరీ చేయించి చర్యలు తీసుకోవాలని కోరారు. సుబ్బలక్ష్మి కుటుంబానికి 50 లక్షలు ఇవ్వాలని, తనిఖీల పేరుతో అంగన్వాడీ కేంద్రాలపై వేధింపుల ఆపాలని, మృతురాలు కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

రైతులకు ఉద్యాన పంటలపై శిక్షణ

జిల్లా వనరుల కేంద్రం ఏ.డి.ఏ.భాస్కరయ్య

చంద్రగిరి, డిసెంబర్ 9 (యదార్థవాది) : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం వల్లివేడు రైతు భరోసా కేంద్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు పై మామిడి పంట నష్టపోకుండా రైతులు చర్యలు చేపట్టే విధంగా జిల్లా వనరుల కేంద్రం ఏ.డి.ఏ భాస్కరయ్య రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం ఏ.డి.ఏ.భాస్కరయ్య మాట్లాడుతూ వర్షాలు మామిడి పంటకు ఇబ్బంది కరంగా మారుతుందని,మామిడిలో ముందుగా వస్తున్న పూత,మచ్చ,తెగులు,బూడిద తెగులు ఆశించి మగ్గిపోతున్నదని తెలిపారు. ఈ సమస్యకు నివారణకు వర్షాలు ఆగిన తర్వాత మామిడి చెట్లకు హెక్సాకోనాజోల్ (లీటరు నీటికి 2మి.లీ) లేదా అమిస్టార్(లీటరు నీటికి1 మి.లీ)తో పాటు ఇమిడాక్లోప్రిడ్(లీటరు నీటికి0.5 మిలీ)పిచికారి చేయాలని కోరారు.పూతరాని చెట్లలో పూత రావడానికి వర్షాలు ఆగిన తర్వాత పొలాన్ని తేలికగా దున్ని భూమిలో తేమ ఆరేటట్లు చేయాలన్నారు. తర్వాత చెట్లకు పొటాషియం నైట్రేట్(మల్టీ-కె)లీటర్ నీటికి10 గ్రాములు, ఫార్ములా-4 సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని పిచికారి చేస్తే పూత మంచిగా వస్తుందని వివరించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఏ.ఓ వేణుగోపాలరావు మాట్లాడుతూ రబి కాలంలో వరిలో చేపట్టవలసిన తీర్థ పద్ధతులను గురించి వివరించారు. వరిలో అవసరానికి మించి యూరియ వాడకం వలన పైరులో చీడలు అధికమై పంట నష్టపోతుందన్నారు వరిలో పొటాష్ వాడకం ద్వారా నాణ్యత పెరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు గోపాలకృష్ణ,పకృతి వ్యవసాయ సిబ్బంది రాధాకృష్ణ, రంగనాయకులు, మహేంద్ర, విజయ కుమార్, బాలాజీ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

తానా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో..

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

రైతులకు పవర్ స్పేర్స్ విద్యార్థులకు లాప్టాప్స్ పంపిణీ

కోరుకొండ, డిసెంబర్ 9 (యదార్థవాది) : రాజమండ్రి రూరల్ తొర్రేడు జిఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో ఉత్తర అమెరికా తెలుగు సంఘం తాన చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో గ్రేస్ ఫౌండేషన్ 40వ కాన్సర్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్యాంపులో క్యాన్సల్ స్క్రీనింగ్ పరీక్షలు, కళ్ళ పరీక్షలు, రైతులకు ఉచిత స్పేర్స్ పంపిణీ చేశారు. వినికిడి పరీక్షలు, రైతులకు పవర్ స్ప్రేర్లు, విద్యార్థులకు సైన్స్ మోటివేషన్ క్లాసెస్, లాప్టాప్స్, స్కాలర్ షిప్‌లు మొదలగునవి ఉచితంగా అందించారు. ఈసందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సప్త సముద్రాల అవతల ఉన్నా తమ మాతృభూమి కోసం అనేక సేవలు చేస్తున్న తానా తెలుగు సంఘం వారిని ఎంతైనా అభినందించవలసిన అవసరం ఉందన్నారు. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో తమ ఉద్యోగాలు చేసుకుంటూనే ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారి సేవలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందులు దుర్గేష్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గన్ని కృష్ణ, రాజమండ్రి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆదిరెడ్డి వాసు ఉత్తర అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు రైతులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరంగపట్నం పిఎసిఎస్ రికార్డులు అప్పజెప్పాలి

కోరుకొండ, డిసెంబర్ 9 (యదార్థవాది) : శ్రీరంగ పట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రికార్డులు చెప్పాలని సొసైటీ సీఈవో మలిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 30. 2022వ తేదీ వరకు తను సీఈవో గా కొనసాగడం జరిగిందని అయితే సెప్టెంబర్ 30 .2022 జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో తీర్మానం నెంబర్ 9 ప్రకారం సీఈవో స్థాయి నుండి స్టాప్ అసిస్టెంట్గా తగ్గించారని శ్రీనివాసరావు అన్నారు. ఈ విషయం అక్టోబర్ 14 వరకు నాకు తెలియపరచలేదని ఆయన తెలిపారు. బలవంతంగా సంఘ కార్యాలయ తాళాలు మరియు, లోపల ఉన్న రికార్డ్ బీరువా తాళాలు మొత్తం వారి యొక్క ఆధీనం లోకి తీసుకున్నట్లు వెల్లడించారు. అలాగే నన్ను బలవంతంగా బయటకు నెట్టి వేయడం జరిగిందన్నారు. తర్వాత నేను గౌరవ హైకోర్టును ఆశ్రయించగా తిరిగి విధులకు హాజరవమని కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో నవంబర్ 29 .2022న జాయిన్ అవ్వడం జరిగిందని తెలిపారు. కానీ ఇప్పటివరకు సంఘ రికార్డులు, ఆఫీసు తాళాలు నాకు అప్పజెప్పడం జరగలేదన్నారు. డిసెంబర్ 9.2022 శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆఫీసుకు విధులకు వచ్చి ఉన్నామని అన్నారు. సంఘ అధ్యక్షులు మరియు వారి అనుచుడైన పిల్ల రామచంద్ర రావు ఆఫీసు తాళాలు వేసి పట్టుకు వెళ్ళిపోయారని అన్నారు. సమయం ఉదయం 11 గంటలు సమయం అవుతున్న ఆఫీస్ తెరవలేదని తెలిపారు. రికార్డు, ఆఫీసు తాళాలు వారి వద్ద ఉన్నాయి అనడానికి ఇదే నిదర్శనమని సీఈఓ శ్రీనివాస్ అన్నారు. ఉదయం నుండి ఆఫీసు సిబ్బంది బయట వేచి ఉన్నారని దీని విషయమై సంబంధిత బ్యాంక్ అధికారులకు, డిపార్ట్మెంట్ అధికారులకు తెలియజేయడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ యొక్క సమావేశంలో సిబ్బంది దీకేలి వెంకటేష్, గణపతి, కోటిపల్లి రాజు, సురేష్, పరిమి నాగ శివ, ఎస్పిఐ నాయుడు, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులకు.. ఎమ్మెల్యే మైనంపల్లి ఆశీస్సులు

అల్వాల్, డిసెంబర్ 9 (యదార్థవాది) : బీఆర్ ఎస్ అల్వాల్ సర్కిల్ ఉపాధ్యక్షులు బి.నాగేశ్వర్ రావు బావ మరిది యస్.మనోహర్ రావు కుమార్తె పెళ్లికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై వదూ వరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే తో పాటు బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నక్క ప్రభాకర్ గౌడ్, 134 డివిజన్ అల్వాల్ కార్పొరేటర్ చింతల విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

డయాబెటిక్ రోగులకు.. ఎన్సిడి కిట్ల పంపిణీ

తాండూరు, డిసెంబర్ 9 (యదార్థవాది) : అధిక రక్తపోటు కలిగిన వారికి, మధుమేహ వ్యాధి ఉన్నవారికి ఎన్సిడి కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఆరోగ్య కార్యకర్త జయలక్ష్మి వెల్లడించారు. తాండూరు పట్టణ పరిధిలోని పాత తాండూరు లోని పూడూరు గల్లి లోని ఆరోగ్య ఉప కేంద్రంలో ఆరోగ్య కార్యకర్త జయలక్ష్మి ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు, అధిక రక్తపోటు కలిగిన వారికి ఎన్సిడి కిట్లను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంపిణీ చేసిన ఎన్సిడి కిట్లలో ఉదయం, సాయంత్రం తీసుకునే మాత్రలు విడివిడిగా ఉన్నాయని, రోగగ్రస్తులకు అర్థమయ్యే విధంగా, అనుకూలంగా ఉన్నాయని వివరించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా మాత్రలు తీసుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. 50 మందికి ఎన్ సిడి కిట్లను పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 150 మందికి ఎన్సిడి కిట్లను పంపిణీ చేయవలసి ఉందని పేర్కొన్నారు. వారికి సైతం త్వరలోనే ఎన్సిడి కిట్లను పంపిణీ చేస్తామని వివరించారు. ఎన్సిడి కిట్లు తీసుకున్నవారు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు అరుణ, యాదమ్మ, ఉన్నారు.

రహదారి మధ్యలో గుంతలు.. ప్రమాదంలో ప్రయాణికులు

అడ్డగూడూరు, డిసెంబర్ 9 (యదార్థవాది) : అడ్డగూడూరు మండల కేంద్రంలోని తిరుమలగిరి వైపు వెళ్లే రోడ్డు లో కురుమ సంఘం భవన్ వద్ద రోడ్డుకు మధ్యలో గ్రామపంచాయతీ బోర్ల కొసమని, గుంత ఏర్పాటు చేయడం జరిగింది. కాని గుంతపై ఎలాంటి పైకప్పు ఏర్పాటు చేయకపోవడంతో అనేక మంది వాహనదారులు ఆ గుంత లో పడి గాయాలైన సంఘటనలు చాలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి ఏడు కంచనపల్లికి గ్రామానికి వెళ్లవలసిన వాహనదారుడు ఆ గుంత వద్ద ఎలాంటి ప్రమాదక సూచికలు ఏర్పాటుచేయక పోవడంతో ఆగుంతలో పడి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అదృష్టవశాత్తు అతనికి హెల్మెట్ ఉండడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం వదిలేసి గుంటలకు కనీసం పై కప్పులను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మెట్రో శంకుస్థాపనలో.. శివారు మున్సిపల్ మేయర్లు

ఘట్కేసర్, డిసెంబర్9 (యదార్థవాది) : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా అప్ప జంక్షన్ దగ్గర మెట్రో రైల్ రెండవ దశ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి చామకూర మల్లారెడ్డి తో కలిసి వెళ్లిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,పీర్జదిగుడా మేయర్ జక్క వెంకట్ రెడ్డి,జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య,పోచారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి రైతు సమవ్యయా సమితి అధ్యక్షుడు కొంతం అంజి రెడ్డి, కౌన్సిలర్లు కడుపొల్లా మల్లేష్, కుతాది రవీందర్,, బ్యాంక్ డైరెక్టర్ ధర్మ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఇంపాల సుధాకర్ రెడ్డి, గొంగళ్ల బాలేష్, ఘట్కేసర్ మున్సిపల్ నాయకులు రహీం, పోచారం మున్సిపల్ నాయకులు, జగన్ రెడ్డి, కాశీ తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.